




SHIVA SURYA TELUGU DAILY

# శివసూర్య

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక








కర్నూలు సంపుటి : 03, సంచిక : 325 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/సోమవారం -03 - ఆగష్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,


# అదనపు పన్నుల వాటా కేటాయింపు

- కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- ఏపీకి కేంద్రం నుంచి రూ.4,597 కోట్ల అదనపు పన్నుల వాటా విడుదల
- నిధులు కేటాయించినందుకు ప్రధానికి, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- సాధారణ తేదీ కంటే ముందుగానే నిధులు విడుదల చేయడంపై హర్షం
- రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని వెల్లడి



**అమరావతి :**
ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నుల వాటాను విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో అందిన ఈ ఆర్థిక చేయూత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల అవుతుంది. అయితే, ఈసారి గడువుకు ముందే ఏపీకి అదనంగా రూ.4,597 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపుపై ముఖ్యమంత్రి - మిగతా 2 లో

## ఏపీ-ఆస్ట్రేలియా మధ్య కుదిరిన 4 ఒప్పందాలు



- ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు
- ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఫలితంగా కుదిరిన ఎంవోయూలు
- లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో సంతకాలు

**అమరావతి :**
ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలపడింది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకుంటూ ఇరుపక్షాలు నాలుగు వ్యూహాత్మక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నాయి. ఉండవల్లిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా - మిగతా 2 లో

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టును ఐదేళ్లు ఆపింది జగనే



- కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- భోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్‌పై వైసీపీ వాదనలను తీవ్రంగా ఖండించిన కేంద్రమంత్రి పెమ్మసాని
- కోర్టు కేసులతో ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసింది జగనేనని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వచ్చాకే పనులు వేగవంతం

**అమరావతి :**
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఘనత తమదేనంటూ వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. ఆ ప్రాజెక్టును నిర్మించడం కాదు కదా, ఐదేళ్ల పాటు ఉద్దేశపూర్వకంగా అడ్డుకొని, కాలయాపన చేసి, ఉత్తరాంధ్ర అభివృద్ధిని దెబ్బతీసిన పాపం పూర్తిగా జగన్ ప్రభుత్వానిదేనని - మిగతా 2 లో

## జింబాబ్వేలో 21 కోట్ల ఏళ్ల నాటి డైనోసార్



- వెలుగులోకి కొత్త జాతి
- జింబాబ్వేలో 21 కోట్ల సంవత్సరాల క్రితం నాటి డైనోసార్ శిలాజాలు
- దీనికి 'ముసాంగో మటుసాడోనెన్సిస్' అని కొత్తగా నామకరణం
- భారీ శాకాహార డైనోసార్ల తొలితరం జాతికి చెందినదిగా నిర్ధారణ
- ఈ ఆవిష్కరణతో డైనోసార్ల పరిణామంపై కీలక సమాచారం వెల్లడి
- ఆఫ్రికాలో మరిన్ని పురాజీవ ఆవిష్కరణలకు అవకాశం ఉందని వెల్లడి

**ఢిల్లీ :**
జింబాబ్వేలోని కరిబా సరస్సు తీరంలో శాస్త్రవేత్తలు ఒక కీలక ఆవిష్కరణ చేశారు. సుమారు 21 కోట్ల సంవత్సరాల క్రితం జీవించిన, ఇప్పటివరకు ప్రపంచానికి తెలియని ఒక కొత్త డైనోసార్ జాతిని గుర్తించారు. ఈ ఆవిష్కరణ డైనోసార్ల తొలిదశ పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవడంలో కొత్త కోణాలను ఆవిష్కరిస్తోంది. ఈ పరిశోధన వివరాలు 'జర్నల్ ఆఫ్ సిస్టమాటిక్ పాలియంటాలజీ'లో ప్రచురితమయ్యాయి. 2018లో జింబాబ్వే, - మిగతా 2 లో

## ఎలాన్ మస్క్ రూ.57 లక్షల కోట్లు హాంఫట్

- నెల రోజుల్లోనే భారీగా నష్టపోయిన ఎలాన్ మస్క్!
- నెల రోజుల్లోనే ఎలాన్ మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లకు పైగా క్షీణత
- స్పేస్ఎక్స్, టెస్లా కంపెనీల షేర్ల పతనం ప్రధాన కారణంగా వెల్లడి
- రికార్డు స్థాయి నుంచి స్పేస్ఎక్స్ షేరు 46 శాతం పడిపోవడంతో భారీ నష్టం
- నష్టాలు ఉన్నప్పటికీ ఏఐ, రోబోటిక్స్‌పై భారీ పెట్టుబడులకు మస్క్ సిద్ధం



**ఢిల్లీ :**
ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ సంపద కేవలం నెల రోజుల వ్యవధిలోనే భారీగా పడిపోయింది. ఆయన నికర విలువలో సుమారు 600 బిలియన్ డాలర్లకు (రూ.57 లక్షల కోట్లు) పైగా కోత పడింది. స్పేస్ఎక్స్, టెస్లా కంపెనీల షేర్లు మార్కెట్లో తీవ్ర ఒత్తిడికి గురవడమే ఈ నష్టానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. అయినప్పటికీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అటానమస్ డ్రైవింగ్, - మిగతా 2 లో

## భూమికి ఆధార్ లాంటి 'భూధార్' నంబర్

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న మంత్రి
- భూ అక్రమ లావాదేవీలపై త్వరలో ఫాస్ట్ ట్రాక్ విచారణ జరుపుతామని వెల్లడి
- ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో 'భూధార్' నంబర్ కేటాయిస్తామన్న పొంగులేటి
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధుల కొరత ఉండదని హామీ

**హైదరాబాద్ :**
గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వేదికగా జరిగిన భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి హెచ్చరించారు. పేదల భూములను అక్రమంగా చేజిక్కించుకున్న వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం - మిగతా 2 లో



## భద్రాచలం వద్ద తగ్గిన వరద

- ధవళేశ్వరం వద్ద కొనసాగుతున్న ఉధృతి
- ధవళేశ్వరం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ
- దాదాపు 15 లక్షల క్యూసెక్కులకు చేరువైన వరద ప్రవాహం
- భద్రాచలం వద్ద స్వల్పంగా తగ్గిన గోదావరి నీటిమట్టం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**గోదావరి :**
గోదావరి నదిలో వరద ఉధృతి కొనసాగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీకి భారీగా - మిగతా 2 లో



## మహంకాళి ఆలయానికి పోటెత్తిన భక్తులు



- సికింద్రాబాద్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన లష్కర్ బోనాలు
- ఉజ్జయిని మహంకాళి ఆలయానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు
- ప్రభుత్వం తరఫున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం
- భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు.. 1500 మందితో భారీ బందోబస్త్
- బోనాల జాతర సందర్భంగా 4వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు

**హైదరాబాద్ :**
సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించేందుకు ఇవాళ తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో - మిగతా 2 లో

## కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా




- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బోనాలను గతంలో పట్టించుకోలేదు
- సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్
- గత ప్రభుత్వాలు బోనాలను గుర్తించలేదని విమర్శ
- కేసీఆర్ పాలనలోనే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిందన్న మాజీ మంత్రి
- వర్షాలు బాగా పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడి

# వైభవోపేతంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

- అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- సికింద్రాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన లష్కర్ బోనాలు
- ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి భక్తుల ప్రత్యేక పూజలు
- మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు



**హైదరాబాద్ :**
సికింద్రాబాద్‌లో లష్కర్ బోనాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సీఎంకు నిర్వాహకులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. సీఎంతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లు ఉన్నారు. కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, బంగారు బోనం సమర్పించారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడాలని వేడుకున్నట్లు వివరించారు. భక్తులకు మహంకాళి అమ్మవారు దేదీప్యమానంగా దర్శనం ఇస్తున్నారు.తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించేందుకు ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆరు క్యూలైన్లను ఏర్పాటు చేసి అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నారు. బోనంతో వచ్చే వారికి ఇబ్బందులు - మిగతా 2 లో

# సంపాదకీయం

## దేశాభివృద్ధికి రెక్కలు తొడిగిన మోదీ!

'హవాయి చెప్పులు వేసుకునే సామాన్యుడు కూడా హవాయి జహాజ్ (విమానం) ఎక్కాలి' అన్నది ప్రధాని మోదీ ఆశయం. విమాన ప్రయాణం కేవలం సంపన్నులకే పరిమితమైన విలాస సాధనం మాత్రమే కాదు, అది దేశ ప్రగతికి చోదక శక్తి, ప్రతి సామాన్యుడి హక్కు అని నిరూపించడమే లక్ష్యంగా గత పన్నెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేసింది. మోదీ నాయకత్వంలో వైమానిక రంగం రూపురేఖలను మార్చిన తీరు ఒక అపూర్వ విప్లవంగా నిలిచింది.ఉత్తరాంధ్ర రూపురేఖలను సమూలంగా మార్చివేసే దిశగా రూపుదిద్దుకుంటున్న భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఏపీ ఆర్థిక ప్రగతికి సరికొత్త గేమ్ చేంజర్‌గా మారబోతోంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ఆర్థిక చిత్రాన్ని మార్చే ఈ బృహత్తర ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేసి, ప్రత్యేక సహకారాన్ని అందించింది. మొదటి దశలోనే ఏటా 60లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యంతో, రూ. 4,500 కోట్లకు పైగా అంచనా వ్యయంతో నిర్మితమవుతున్న ఈ విమానాశ్రయం విశాఖ తీర ప్రాంతానికి, అంతర్జాతీయ కార్గో, ఫార్మా ఎగుమతులకు, పర్యాటక రంగానికి ఆసియాలోనే అత్యంత కీలకమైన కనెక్టివిటీ హబ్‌గా నిలవనుంది.గత పన్నెండేళ్ల కాలంలో ఏవియేషన్ రంగానికి మోదీ ప్రభుత్వం అందించిన మద్దతు ఎనలేనిది. 2014కు ముందు పరిమిత సర్వీసులు, అరకొర సదుపాయాలతో వెలవెలబోయిన ప్రాంతీయ విమానాశ్రయాలు నేడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పెరిగిన ప్రయాణికుల రద్దీతో కళకళలాడుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంతానికి తలమానికమైన విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో విదేశీ ప్రయాణాలకు వీలుగా పలు అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. దీనికి తోడు తిరుపతికి వచ్చే అంతర్జాతీయ భక్తుల సౌకర్యార్థం పర్యావరణ అనుకూల గరుడ టెర్మినల్‌ను అందుబాటులోకి తెచ్చి, ఈ విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించడం ద్వారా రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చివేశారు. కర్నూలు విమానాశ్రయాన్ని ఉడాన్ కింద త్వరితగతిన పూర్తిచేసి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించారు. అలాగే రాజమండ్రి, కడప విమానాశ్రయాల్లో రాత్రివేళల్లో సైతం విమానాలు సురక్షితంగా ల్యాండ్ అయ్యేందుకు ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, రన్‌వే పొడిగింపు పనులను ఆధునీకరించారు. గతంలో కేవలం కొన్ని ప్రధాన నగరాలకే పరిమితమైన కార్గో, ప్యాసింజర్ సర్వీసులు ఇప్పుడు రాష్ట్రంలోని నలుమూలలకూ విస్తరించడం వెనుక కేంద్రం జారీ చేసిన నిధులు, స్పష్టమైన ప్రణాళికలు నిలిచాయి. వైమానిక రంగంలో వచ్చిన ఈ విప్లవాత్మక మార్పులు ఏపీ పారిశ్రామిక అభివృద్ధికి సరికొత్త ఊపిరులూదాయి. రాబోయే రోజుల్లో ఏపీని భారతదేశపు తూర్పు నౌకా ప్రాంగణానికి ప్రపంచ స్థాయి నగరాల సరసన నిలిపేలా విమానయాన గేట్‌వేగా మార్చడం లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి.దక్షిణ భారతంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్, పరిశోధనలకు గ్లోబల్ హబ్‌గా నిలిచిన తెలంగాణలో విమానయాన రంగాన్ని విస్తరించేందుకు కేంద్రం విప్లవాత్మక అడుగులు వేస్తోంది. హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి నగరాల సరసన నిలిపేలా ప్రయాణికుల సామర్థ్యాన్ని పెంచే బృహత్తర విస్తరణ ప్రాజెక్టుకు కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ పూర్తి సాంకేతిక, పాలసీ సహకారాన్ని అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నగరాలకు విమాన సేవలను తీసుకెళ్లే దిశగా ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి. అయితే మోదీ నేతృత్వంలో ఈ సంఖ్య 150 దాటింది. అంటే గత పదేళ్లలోనే ఏవియేషన్ నెట్‌వర్క్ రెట్టింపు కంటే ఎక్కువ స్థాయికి పెరిగింది. ప్రయాణికుల రద్దీ కూడా ఏటా 6 కోట్ల నుంచి ఏకంగా 22 కోట్లకు పైగా పెరిగింది. విమాన సంస్థల సముదాయం 400 విమానాల నుంచి 800కు పైగా పెరగడమే కాక, భవిష్యత్తు అవసరాల కోసం భారతీయ సంస్థలు మరో 1,200కు పైగా కొత్త విమానాలకు ఆర్డర్లు ఇచ్చి అంతర్జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించాయి. యూపీఏ హయాంలో జాతీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా నిరంతరం వేల కోట్ల నష్టాల ఊబిలో కూరుకుపోయి ప్రజాధనం వృధాగా పోయినా పట్టించుకోలేదు. కానీ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎయిర్ ఇండియాను ప్రైవేటీకరించి లాభాల బాట పట్టించడమేకాక, రూ. 1.3 లక్షల కోట్లకు పైగా నిధులతో జాతీయ వైమానిక మౌలిక సదుపాయాలను ఆధునీకరించింది. మరోవైపు ఉడాన్ పథకం ద్వారా రూపకల్పన చేసిన 500కు పైగా కొత్త ప్రాంతీయ మార్గాల్లో ఇప్పటికే 1.3 కోట్లకు పైగా సామాన్య ప్రయాణికులు అతి తక్కువ ధరలకే విమాన ప్రయాణం చేశారు. భారత్‌ను ప్రపంచ వైమానిక శక్తిగా నిలపడంలో ఎన్డీఏ కృషి అనుసరణీయమైనది.గత ప్రభుత్వాల హయాంలో అల్లకల్లోలానికి గురైన దేశీయ వైమానిక బీజాన్ని ప్రధాని మోదీ ఉడాన్ పథకం రూపంలో వటవృక్షంగా మార్చారు. 'రూ.2,500కే గంట విమాన ప్రయాణం' అనే ఆలోచనతో దేశంలో సరికొత్త రవాణా శకానికి శ్రీకారం చుట్టారు. ఈశాన్య భారత కొండ ప్రాంతాలు, జమ్మూ కశ్మీర్, దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల ప్రజలను వైమానిక నెట్‌వర్క్‌తో అనుసంధానించడం ద్వారా దశాబ్దాలుగా ఉన్న భౌగోళిక, ఆర్థిక దూరాలను చెరిపేశారు. ప్రాంతీయ అనుసంధాన పథకం ద్వారా ఉపయోగంలో లేని పాత రన్‌వేలను, సైనిక విమానాశ్రయాలను పునర్నిర్మించి వాణిజ్య కేంద్రాలుగా తీర్చిదిద్దారు. ఫలితంగా.. ఒకప్పుడు విమానం ఎక్కడమే కలగా భావించిన సాధారణ మధ్యతరగతి రైతు, చిరు వ్యాపారి, విద్యార్థి కూడా నేడు సునాయాసంగా విమానాల్లో ప్రయాణిస్తున్నారు.ప్రధానమంత్రి మోదీ, సీఎం చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖుల సమక్షంలో ఆగస్టు 1న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను జాతికి అంకితం చేయనున్నారు. ఇది కేవలం ఒక విమానాశ్రయం ప్రారంభం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి, ప్రపంచ పెట్టుబడులకు, ప్రజల ఆకాంక్షలకు కొత్త ద్వారాలు తెరుచుకునే చరిత్రాత్మక ఘట్టమిది.

## అదనపు పన్నుల వాటా కేటాయింపు

**మొదటిపేజీ తరువాయి -** చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు."అదనపు పన్నుల వాటాను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. ఈ సహకారం రాష్ట్ర పురోగతికి గొప్పగా దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి అందిన ఈ అదనపు నిధులు, రాష్ట్రంలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు ఊతమిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా

**మొదటిపేజీ తరువాయి -** నేడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బోనాలు కులాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ అని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో బోనాల పండుగను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రాష్ట్ర పండుగగా గుర్తించలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తుచేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గుడికి రూ.25 కోట్లు కేటాయించి, పండుగలను ఘనంగా నిర్వహించామని తెలిపారు.రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో పచ్చగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కేటీఆర్ చెప్పారు. రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎలాన్ మస్క్ రూ.57 లక్షల కోట్లు హాంఫట్

**మొదటిపేజీ తరువాయి -** రోబోటిక్స్ వంటి భవిష్యత్ టెక్నాలజీలపై తన పెట్టుబడుల ప్రణాళికలో మాత్రం మస్క్ వెనక్కి తగ్గడం లేదు.వివరాల్లోకి వెళ్తే, జూన్ 16న మస్క్ నికర విలువ సుమారు 1.33 ట్రిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరుకుంది. ఆ సమయంలో స్పేస్‌ఎక్స్ షేర్ల దూకుడుతో ఆయన ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా చరిత్ర సృష్టించారు.అయితే, నెల రోజులు గడిచేసరికి ఆయన సంపద 684 బిలియన్ డాలర్లకు పడిపోయింది. కేవలం మస్క్ సంపదలో వచ్చిన ఈ తగ్గుదల, ప్రపంచంలోని ఇతర బిలియనీర్ల మొత్తం సంపద కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ నష్టానికి స్పేస్‌ఎక్స్ షేర్ల పతనమే కీలక కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ద్వారా 75 బిలియన్ డాలర్లను సమీకరించిన స్పేస్‌ఎక్స్, 135 డాలర్ల ఐపీఓ ధరకు బదులుగా 150 డాలర్ల వద్ద లిస్ట్ అయింది. ఆరంభంలో ఇన్వెస్టర్ల ఉత్సాహంతో మూడు ట్రేడింగ్ సెషన్లలోనే షేరు విలువ 50 శాతానికి పైగా పెరిగి, జూన్ 16న 202 డాలర్ల రికార్డు స్థాయికి చేరింది.కానీ ఈ జోరు ఎక్కువ కాలం నిలవలేదు. అప్పటి నుంచి షేరు విలువ సుమారు 46 శాతం పతనమై 108.37 డాలర్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. దీంతో మస్క్ సంపదలో వందల బిలియన్ డాలర్లు ఆవిరయ్యాయి.మరోవైపు, టెస్లా షేర్ల బలహీనత కూడా మస్క్ సంపదపై మరింత ఒత్తిడి పెంచింది. జూలై 22న రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన తర్వాత కంపెనీ షేర్లు 17 శాతం మేర పడిపోయాయి. రెండేళ్లలో తొలిసారిగా టెస్లా లాభాల అంచనాలను అందుకోలేకపోయింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్‌పై ఖర్చులను పెంచడం వల్ల కంపెనీ నగదు నిల్వలు కూడా ప్రతికూలంగా మారాయి. వాహన డెలివరీలు పెరిగినప్పటికీ, ఏఐ పెట్టుబడుల వల్ల నిర్వహణ ఖర్చులు పెరగడం, కార్ల సగటు అమ్మకం ధరలు తగ్గడం వంటివి లాభాలపై ప్రభావం చూపాయని కంపెనీ వివరించింది.అయితే, స్వల్పకాలికంగా ఆర్థిక ఒత్తిళ్లు ఎదురైనా, మస్క్ మాత్రం తన దూకుడు పెట్టుబడుల వ్యూహాన్ని మార్చుకోవడం లేదు. ఏఐ ఆధారిత సెల్ఫ్ డ్రైవింగ్ టెక్నాలజీ, రోబోట్యాక్సీలు, హ్యూమనాయిడ్ రోబోల సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ ఏడాది 25 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేయాలని టెస్లా యోచిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇది గతేడాది పెట్టిన పెట్టుబడులతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు అధికం.

# ఏపీ-ఆస్ట్రేలియా మధ్య కుదిరిన 4 ఒప్పందాలు



**మొదటిపేజీ తరువాయి -** లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి సహాయ మంత్రి జూలియన్ హిల్ హాజరయ్యారు. ఇటీవల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా అక్కడి సంస్థలతో జరిపిన చర్చలు, ఏపీలో పెట్టుబడులకు ఇచ్చిన ఆహ్వానం ఫలితంగానే ఈ ఒప్పందాలు సాకారమయ్యాయి.మొదటి ఒప్పందం ప్రకారం, విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్, ఐఐటీ తిరుపతి, ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ కలిసి ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ తయారీ, పరిశోధన, ఆవిష్కరణలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం. ఈ సెంటర్‌లో అధునాతన సోలార్ పీవీ తయారీ, ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై పరిశోధనలు జరుగుతాయి. సోలార్ సెల్ ఫిజిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్, వాఫరింగ్ టెక్నాలజీస్ వంటి అంశాలపై కరిక్యులమ్, శిక్షణా కార్యక్రమాలను ఖచ్చితంగా రూపొందించి సహకారం అందిస్తుంది.రెండో ఒప్పందం సమ్మిళిత విద్యపై దృష్టి సారించింది. యూఎన్ఎస్‌డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష సంయుక్తంగా ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం దీని ముఖ్య ఉద్దేశం. స్పెషల్ ఎడ్యుకేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, రాష్ట్ర విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా వనరులను రూపొందిస్తారు.మూడో ఒప్పందంలో భాగంగా ఏపీ ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి రాష్ట్రంలోని ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణే దీని లక్ష్యం. ప్రత్యేకంగా రూపొందించిన వేదిక ద్వారా విద్యార్థులు తమ గోప్యతకు భంగం కలగకుండా మానసిక ఆరోగ్య సలహాలు, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్టును ఉచితంగా అమలు చేయనున్నారు.నాలుగో ఒప్పందం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ మధ్య కుదిరింది. వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ఇరు సంస్థలు కలిసి పనిచేస్తాయి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా శిక్షణా కార్యక్రమా లను రూపొందించి, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అందించడం దీని ప్రధాన లక్ష్యం.ఈ ఒప్పందాలకు ముందు ఆస్ట్రేలియా ప్రతినిధి బృం దం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయి ంది. ఏపీలో ఉన్న అవకాశాలను సీఎం వారికి వివరించారు. ఈ కార్యక్ర మంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా.సత్యనారాయణ్, చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకీసహా పలువురు ఉన్నతాధికారులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టును ఐదేళ్లు ఆపింది జగనే

**మొదటిపేజీ తరువాయి -**

ఆయన ఘాటుగా విమర్శించారు. భోగాపురం ప్రాజెక్టు వెనుక ఉన్న వాస్తవాలను ఆయన మీడియా సమావేశంలో వివరించారు. ఈ ప్రాజెక్టు ఆలోచన దగ్గరి నుంచి పూర్తి చేసే వరకు టీడీపీ, కూటమి ప్రభుత్వాలదే కీలక పాత్ర అని, ఇందులో వైసీపీ క్రెడిట్ ఏమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు.విభజిత ఆంధ్రప్రదేశ్‌కు హైదరాబాద్ తరహాలో ఒక ప్రపంచ స్థాయి అంతర్జాతీయ విమానాశ్రయం అవసరమని 2015లోనే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు బలంగా ఆకాంక్షించారని పెమ్మసాని గుర్తుచేశారు. కేవలం ప్రయాణికుల కోసమే కాకుండా, లాజిస్టిక్స్, ఏవియేషన్ హబ్‌గా ఉత్తరాంధ్రను తీర్చిదిద్దాలనే భారీ లక్ష్యంతో 2700 ఎకరాల్లో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. ప్రభుత్వం నిర్వహించిన బిడ్డింగ్‌లో జీఎంఆర్ సంస్థ ముందుకొచ్చిందని, ఆ ప్రాంతంపై అభిమానంతో, చంద్రబాబుపై గౌరవంతో వారు ఈ బృహత్కార్యానికి సిద్ధపడ్డారని తెలిపారు. 2019 నాటికి టీడీపీ ప్రభుత్వం 2200 ఎకరాల భూసేకరణ పూర్తి చేసిందని, అయితే మిగిలిన 500 ఎకరాల సేకరణకు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగనే అడ్డుపడ్డారని పెమ్మసాని సంచలన ఆరోపణలు చేశారు. "ఆయన తన అనుచరులతో రైతులను రెచ్చగొట్టి, కీలకమైన రన్‌వే ప్రాంతంలో భూములకు సంబంధించి కోర్టుల్లో కేసులు వేయించారు. దీనివల్ల ప్రాజెక్టు ముందుకు సాగకుండా ఆగిపోయింది" అని ఆయన వివరించారు. 2019లో అధికారంలోకి వచ్చాక, జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగవంతం చేయడానికి బదులు, మరింత జాప్యం చేసిందని పెమ్మసాని విమర్శించారు. తానే అడ్డుకున్న 500 ఎకరాల్లో కేవలం 300 ఎకరాలను, అదీ తన అనుచరులకు ఎక్కువ నష్టపరిహారం వచ్చేలా "మేనేజ్" చేసి సేకరించారని, నిజమైన రైతులకు న్యాయం జరగలేదని ఆరోపించారు.పోలవరం ప్రాజెక్టును రీ-టెండరింగ్ పేరుతో ఎలాగైతే నిర్వీర్యం చేయాలని చూశారో, అదే తరహాలో భోగాపురంలోనూ అవినీతి జరిగిపోయిందంటూ రీ-టెండరింగ్ డ్రామాకు తెరలేపారన్నారు. అయితే, అంతర్జాతీయ టెండర్లలో మళ్లీ జీఎంఆర్ సంస్థే నంబర్ వన్‌గా నిలిచిందని, పాత షరతులతోనే ఒప్పందం కుదిరిందని, ఈ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం సాధించింది కేవలం ప్రాజెక్టును ఆలస్యం చేయడమేనని ఎద్దేవా చేశారు.ఈ ప్రాజెక్టు గనుక మూడేళ్ల క్రితమే పూర్తయి ఉంటే, ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,000 మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించేవని పెమ్మసాని ఆవేదన వ్యక్తం చేశారు. "నెలకు రూ.20,000 జీతంతో ఒక్కొక్కరు ఐదేళ్లలో రూ.10 లక్షల ఆదాయం కోల్పోయారు. ఎకరాకు అదనంగా రెండు లక్షలు వస్తాయని ఆశ చూపి, వారి జీవితాల్లో రూ.10 లక్షలు నష్టం చేసిన పాపం జగన్‌ది కాదా? ఇది వాస్తవం కాదంటే దమ్మొంటే చర్చకు రావాలి" అని ఆయన సవాల్ విసిరారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారని పెమ్మసాని తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు దాదాపు 10 స్సార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి, సమీక్షలు జరిపి మిగిలిన అడ్డంకులను తొలగించారన్నారు. కనెక్టివిటీయే లేని ఎయిర్‌పోర్ట్‌ను హడావుడిగా ప్రారంభించారని వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ.. "ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ఒక్కటంటే ఒక్క రోడ్డు వేశారా? మీరేమీ చేయకుండా ఇప్పుడు విమర్శిస్తారా? మేము వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన 5 రోడ్ల నిర్మాణం చేపట్టాం. మిగిలిన రెండు కూడా త్వరలోనే పూర్తి చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ప్రారంభంలో ప్రజలకు కొంత అసౌకర్యం ఉన్నప్పటికీ, భవిష్యత్తులో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ తరహాలో భోగాపురం చుట్టూ అద్భుతమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుందని, ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద భోగాపురం ప్రాజెక్టు కూటమి ప్రభుత్వ దార్శనికతకు, పట్టుదలకు నిదర్శనమని, వైసీపీ పాత్ర కేవలం విధ్వంసం, కాలయాపన మాత్రమేనని పెమ్మసాని తేల్చిచెప్పారు.

# వైభవోపేతంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు



**మొదటిపేజీ తరువాయి -** కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో 2,500 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశారు. 500 మంది ప్రత్యేక వాలంటీర్లు సేవలందిస్తున్నారు. బోనాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ కుటుంబసమేతంగా దర్శించు కున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన, అమ్మవారికి పట్టు వస్త్రాలు, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మీడియాతో మాట్లాడుతూ భాగ్యనగరంలో ఆషాఢ బోనాల పండుగకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందన్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో సాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల జాతరలు ప్రశాంతంగా ముగియగా, ప్రస్తుతం ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజా అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని వివరించారు. భక్తుల భద్రత, రక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు.ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలకు దాదాపు 2,500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీపీ సజ్జనర్ తెలిపారు. ఉత్సవాల్లో ఏటా పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని తొలిసారిగా ఏఐ ఆధారిత క్రౌడ్ మేనేజ్‌మెంట్, నిఘా వ్యవస్థను మహంకాళి ఆలయం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అత్యాధునిక ఏఐ వ్యవస్థ ద్వారా ఆలయ పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాలతో ముఖాలను విశ్లేషించే 'ఫేషియల్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తు న్నామన్నారు. దీనివల్ల పాత నేరస్థులు, గొలుసు దొంగలు, జేబుదొంగలను తక్షణమే గుర్తించి అప్రమత్త మయ్యే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు.అలాగే ఆలయంలోకి వచ్చే, వెళ్లే భక్తుల సంఖ్యను క్యూ మేనేజ్‌మెంట్ ద్వారా కచ్చితంగా లెక్కిస్తామని సీపీ సజ్జనర్ పేర్కొన్నారు. ఆలయం లోపల వివిధ విభాగాలు, క్యూ లైన్లలో భక్తుల రద్దీ సాంద్రతను 'థ్రెషోల్డ్ మ్యాపింగ్' ద్వారా నిరంతరం విశ్లేషిస్తూ, పరిమితికి మించి రద్దీ పెరిగితే ముందస్తు చర్యల ద్వారా తొక్కిసలాటలు జరగకుండా నివారిస్తామని స్పష్టం చేశారు. బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, తదితర ప్రభుత్వ విభాగా లతో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. భక్తుల ందరూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని, జాతర విజయవంతంగా పూర్తయ్యేలా పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

## మహంకాళి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**మొదటిపేజీ తరువాయి -** ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. జై మహంకాళి నినాదాలతో సికింద్రాబాద్ వీధులు మార్మోగాయి.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి తొలి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధారణ భక్తుల కోసం మూడు, బోనాలు సమర్పించే మహిళల కోసం రెండు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వీఐపీల కోసం మరో క్యూలైన్ సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను కేటాయించగా, సుమారు 1500 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్త్ నిర్వహిస్తున్నారు.జాతరలో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తుండగా, సోమవారం ఉదయం భవిష్యవాణి వినిపించే రంగం కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.లష్కర్ బోనాల జాతర నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 4వ తేదీ ఉదయం వరకు ఆలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. జాతర ముగిసే వరకు పొగాకుబజార్, సుభాష్ రోడ్, జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే దారులను మూసివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కర్బాలా క్రాస్‌రోడ్స్ వద్ద వాహనాలను రాణిగంజ్ వైపు మళ్లిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ నుంచి మినిస్టర్ రోడ్డు, గోపాలపురం లైన్ మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## భూమికి ఆధార్ లాంటి 'భూధార్' నంబర్



**మొదటిపేజీ తరువాయి -** చేశారు. ఈ అక్రమాలపై త్వరలోనే ఫాస్ట్ ట్రాక్ విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గతంలోని ధరణి వ్యవస్థ నుంచి ప్రస్తుత 'భూ భారతి' వరకు జరిగిన ప్రతి లావాదేవీని క్షుణ్ణంగా పరిశీలిస్తామని మంత్రి వివరించారు. తమ ప్రభుత్వం కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్)లో చేర్చలేదని, గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన జాబితాపై ప్రస్తుతం సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 276 గ్రామాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. భవిష్యత్తులో ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో విశిష్ట 'భూధార్' నంబర్‌ను కేటాయించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటిం చారు.అసైన్డ్ భూముల సమస్యల శాశ్వత పరిష్కారానికి త్వరలోనే స్పష్టమైన, సమగ్రమైన విధానాన్ని తీసుకువస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. అదే సమయంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం రాజీపడబోదని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైన ప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు క్రమం తప్పకుండా చెల్లింపులు జరుపుతామని ఆయన భరోసా ఇచ్చారు.భూముల విలువ సవరణ అనంతరం రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం 10 నుంచి 20 శాతం మేర పెరిగిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా సుమారు రూ.18వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జింబాబ్వేలో 21 కోట్ల ఏళ్ల నాటి డైనోసార్

**మొదటిపేజీ తరువాయి -** దక్షిణాఫ్రికా, యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన పరిశోధకుల బృందం కరిబా సరస్సులోని స్పర్‌వింగ్ ద్వీపంలో ఈ శిలాజాలను కనుగొంది. లండన్‌లోని నేచురల్ హిస్టరీ మ్యూజియానికి చెందిన పాలియంటాలజిస్ట్, ఈ పరిశోధనకు నేతృత్వం వహించిన ప్రొఫెసర్ పాల్ బారెట్ సరస్సు ఒడ్డున నడుస్తుండగా, నేల నుంచి బయటకు చొచ్చుకువస్తున్న ఎముకలను గమనించారు. వెంటనే ఆ ప్రాంతంలో తవ్వకాలు జరపగా, డైనోసార్ వెనుక కాలుకు చెందిన తొడ, కింది కాలు, చీలమండ ఎముకలు లభించాయి. ఈ ఎముకల నిర్మాణం భిన్నంగా ఉండటంతో ఇది కొత్త జాతి అని నిర్ధారించారు. తాను ఎన్నో డైనోసార్ జాతులకు పేర్లు పెట్టినా, స్వయంగా కనుగొన్న డైనోసార్‌ను వర్ణించడం ఇదే తొలిసారని బారెట్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కొత్త జాతికి 'ముసాంగో మటుసాడోనెన్సిస్' (వీబయిఅస్త్రశీ ఎఫ్‌బయిఒశీఅ-ఖవఅంఖం) అని పేరు పెట్టారు. పరిశోధన సమయంలో బృందం నివాసంగా, ప్రయోగశాలగా ఉపయోగించుకున్న 'ముసాంక్వా' అనే హౌస్‌బోట్ పేరు మీదుగా ఈ డైనోసార్‌కు ఈ పేరు ఖరారు చేశారు. ఇది సుమారు 21 కోట్ల ఏళ్ల క్రితం, లేట్ ట్రయాసిక్ యుగంలో జీవించింది. ఈ డైనోసార్ తుంటి భాగంలో సుమారు 1.5 మీటర్ల (5 అడుగుల) ఎత్తు, దాదాపు 390 కిలోల బరువు ఉండేదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.ఇది 'సారోపోడోమార్ఫ్' సమూహానికి చెందినది. ఈ జాతి డైనోసార్లే కాలక్రమేణా భారీ శరీరం, పొడవాటి మెడ కలిగిన 'సారోపాడ్స్'గా పరిణామం చెందాయి. భూమిపై జీవించిన అతిపెద్ద జంతువులలో ఇవి కూడా ఒకటి. ఈ 'ముసాంగో' డైనోసార్ జాతికి అర్జెంటీనా, దక్షిణాఫ్రికాలో లభించిన డైనోసార్లతో దగ్గరి సంబంధాలు ఉన్నాయని పరిణామ విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఆ కాలంలో భూఖండాలన్నీ కలిసి ఉండటంతో డైనోసార్లు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి స్వేచ్ఛగా విస్తరించాయని దీనివల్ల స్పష్టమవుతోంది.ఆఫ్రికాలో ఇంకా వెలుగు చూడని ఎన్నో పురాజీవ శాస్త్ర రహస్యాలు ఉన్నాయనడానికి ఈ ఆవిష్కరణ ఒక నిదర్శనమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ బృందంలోని డాక్టర్ కింబర్లీ చాపెల్ మాట్లాడుతూ.. ఇతర ఖండాలతో పోలిస్తే ఆఫ్రికాలో చాలా తక్కువ స్థాయిలో అన్వేషణ, తవ్వకాలు జరగడం వల్లే ఇక్కడ డైనోసార్ శిలాజాలు తక్కువగా లభించాయని వివరించారు. 'ముసాంగో' ఆవిష్కరణ, ఈ ప్రాంతంలో భవిష్యత్తులో మరిన్ని కీలక ఆవిష్కరణలు జరగడానికి బాటలు వేస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## భద్రాచలం వద్ద తగ్గిన వరద



**మొదటిపేజీ తరువాయి -** వరద నీరు వచ్చి చేరుతుండటంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) సూచించింది.శనివారం రాత్రి 9 గంటల సమయానికి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 13,16,221 క్యూసెక్కులుగా నమోదైంది. వరద ప్రవాహం గరిష్ఠంగా 15 లక్షల క్యూసెక్కుల వరకు చేరి, ఆదివారం రాత్రి నుంచి క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మరోవైపు, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా తగ్గి 54.3 అడుగుల వద్ద నిలకడగా కొనసాగుతోంది. కునవరం వద్ద 21.40 మీటర్లు, పోలవరం వద్ద 13.19 మీటర్ల మేర గోదావరి ప్రవహిస్తోందని ఆయన వివరించారు.ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు పలు జాగ్రత్తలు సూచించారు. పొంగిపొర్లుతున్న వాగులు, కాజ్‌వేలను దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. అలాగే, స్నానాలు చేయడం, ఈత కొట్టడం లేదా చేపలు పట్టడం వంటి పనుల కోసం నదిలోకి వెళ్లడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరమైన పక్షంలో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరారు.

## ఎమ్మెల్యే ఎంజీఆర్ చొరవ తో తల్లికి వందనం అందేలా సమస్య పరిష్కారం

--మంత్రి నారా లోకేష్ కి,ఎమ్మెల్యే ఎంజీఆర్ కు కుటుంబం సభ్యులు కృతజ్ఞతలు



మెళియాపుట్టి ,శివ సూర్య ,ఆగస్టు 02 : మెళియాపుట్టి మండల కేంద్రానికి చెందిన ఎం కృష్ణవేణి కుటుంబానికి ఎదురైన "తల్లికి వందనం" పథకం సమస్యకు పరిష్కారం లభించింది. గతంలో సచివాలయ స్థాయిలో నమోదైన సాంకేతిక పొరపాటు కారణంగా ఆమె ఇద్దరు పిల్లలు మృతులు గా నమోదవడం తో పథకం లబ్ధిదారులకు అందకుండా పోయింది. ఈ సమస్యపై పలుమార్లు అధికారులను ఆశ్రయించిన పరిష్కారం కాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు సామాజిక మాధ్యమం ద్వారా విషయం చేరగా, మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమస్యను పరిష్కరింపజేశారు. అనంతరం కృష్ణవేణి ఖాతాలో "తల్లికి వందనం" పథకం నిధులు జమయ్యాయి. తమ కుటుంబానికి న్యాయం జరిగేలా వేగంగా స్పందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కి, అలాగే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన బసవ పరమేశ్ రెడ్డికి కృష్ణవేణి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## లవ్లీ ఫౌండేషన్ అనాధాశ్రమం కి జోడూరు యువత సహాయ నిధి --- స్నేహితుల దినోత్సవానికి సేవ పరిమళం



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 02: స్నేహితుల దినోత్సవం సందర్భంగా రామ సాగరంలో ఉన్న లవ్లీ ఫౌండేషన్ అనాధాశ్రయానికి జోడూరు యువత సహాయం అందించారు. వివరాలకు వెళ్తే... స్నేహితుల దినోత్సవం అనేది కేవలం స్నేహాన్ని గుర్తు చేసుకునే రోజు మాత్రమే కాదు, ఆ స్నేహాన్ని సమాజ శ్రేయస్సు కోసం అంకితం చేసే స్ఫూర్తిదాయక సందర్భమని చాటుతూ జోడూరు సహాయనిధి సభ్యులు రాంసాగరంలోని లవ్లీ ఫౌండేషన్ అనాథాశ్రమాన్ని సందర్శించి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు."నిస్వార్థ సేవే నిజమైన మానవత్వం" అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ, అనాథాశ్రమంలోని చిన్నారులకు ప్రేమతో విందు భోజనాలు ఏర్పాటు చేశారు. అంతేకాక, వారికి అవసరమైన సమాచార బోర్డును సంస్థకు బహుకరించి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా జోడూరు సహాయనిధి వ్యవస్థాపక అధ్యక్షులు కరిమి వాసు మాట్లాడుతూ...., సమాజంలో ప్రేమ, దయ, సేవాభావం పెంపొందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్నేహం అనేది మాటల్లో కాదు, అవసరమైన వారికి అండగా నిలిచే చేతల్లో కనిపించాలని, ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సేవ ద్వారా సమాజానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో కరిమి దశరథరావు, టొంప మురళీకృష్ణ, మొతుకు వాసు, కుమార్, శ్యాం, సాయి, చిరంజీవి తదితర సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అనాథాశ్రమ నిర్వాహకులు అభినందిస్తూ జోడూరు సహాయనిధి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.స్నేహితుల దినోత్సవాన్ని సేవా దినోత్సవంగా మార్చిన ఈ కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యం: టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్

గురజాల గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



నందవరం,శివసూర్య,ఆగస్టు 2:నందవరం మండల పరిధిలో గల గురజాల గ్రామంలో ఆదివారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు కాసీంవలి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ఇ సిలిండర్లు, వాహన మిత్ర వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో సీసి రోడ్లు, డ్రైనేజిలు వంటి మౌలిక వసతులను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొనడం జరిగింది.

## రాయచోటి గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహణ



నందవరం,శివసూర్య, ఆగస్టు 2:నందవరం మండల పరిధిలో గల రాయచోటి గ్రామంలో ఆదివారం టీడీపీ నాయకులు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు ఎ. సురేంద్రా రెడ్డి, ఆనంద్, రమేష్, వీరేష్, చంద్రశేఖర్, మద్దిలేటి, ఇశ్రాయిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు - మాధవరంలో విజయ్ కుమార్ హెచ్చరిక




మంత్రాలయం,శివసూర్య, ఆగస్టు 2:మాధవరంవిజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాధవరం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు వివిధ చట్టాలు, నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ "చిన్న పిల్లలపై మరియు మహిళలపై జరిగే నేరాల గురించి, వాటికి ఉన్న కఠిన శిక్షల గురించి వివరించారు. బాధితులు భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని" సూచించారు."బాల్య వివాహాలు చేయరాదని, అలా చేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని" హెచ్చరించారు."రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. అలా చేస్తే వాహన యజమానిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని" స్పష్టం చేశారు. అలాగే "మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తామని" పేర్కొన్నారు. "ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని" ఎస్ఐ విజయ్ కుమార్ కోరారు.

## ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ - రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది: ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి"



మంత్రాలయం, శివసూర్య, ఆగస్టు 2:మంత్రాలయం ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేతో పాటు 15 మంది వైఎస్సార్సీపీ నాయకులను పోలీసులు నిర్బంధించిన ఘటనను మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయింది. ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. కానీ పార్టీ నియమించిన కార్యకర్తలకు మాత్రం ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు కల్పిస్తున్నారు" అని విమర్శించారు."అధికార పార్టీ నాయకులు ఎన్ని రకాల దాడులు, దౌర్జన్యాలు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదు. ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం లేదు. అదే వైఎస్సార్సీపీ నేతలపై దాడి జరిగితే, ఆ ఘటనను చూసేందుకు వెళ్లిన ఎమ్మెల్యేపైనే పోలీసులు సాక్షిగా ఉండగా రాళ్లతో దాడులు జరిగినా ఎలాంటి చర్యలు లేవు. పైగా బాధితులైన వైఎస్సార్సీపీ నేతలపైనే తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. ఇది చాలా దారుణం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు."రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందనడానికి ఇంతకన్నా పెద్ద సాక్ష్యం ఇంకేమైనా కావాలా? ఏపీలో శాంతి భద్రతలు పూర్తిగా కుప్పకూలాయి. ఆలూరు ఎమ్మెల్యేతో పాటు 15 మంది కార్యకర్తలను పోలీస్ స్టేషన్లో గంటల తరబడి నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి అవమానం. అంతేకాకుండా ఆలూరు ఎమ్మెల్యే పట్ల సిఐ రవిశంకర్ ఏకవచనంతో మాట్లాడటం అత్యంత హేయమైన చర్య" అని అన్నారు."ఆలూరులో ఎమ్మెల్యే అరెస్టు సమాచారం తెలుసుకున్న వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లకుండా పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అడ్డుకోవడం నియంతృత్వానికి నిదర్శనం. ఇలాంటి చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అని బాలనాగిరెడ్డి పేర్కొన్నారు.

## కడిమెట్ల చర్చి నిర్మాణానికి వైసీపీ నేత జక్కయ్య రూ.20 వేల విరాళం



మంత్రాలయం ,శివసూర్య, ఆగస్టు 2:ఎమ్మిగనూరు మండలం కడిమెట్లలో నిర్మిస్తున్న క్రీస్తు సంఘం చర్చి నిర్మాణానికి వైసీపీ నేత, మంత్రాలయం మండలం బూదూరు గ్రామానికి చెందిన వైసీపీ నేత జక్కయ్య రూ.20,000 విరాళం అందించారు.ఈ విరాళాన్ని జక్కయ్య తన బూదూరు స్వగృహంలో చర్చి పాస్టర్ ప్రసాద్, సంఘ పెద్దలు ప్రకాశం, ఈరన్నలకు అందజేశారు. విరాళం అందుకున్న అనంతరం పాస్టర్లు జక్కయ్యను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రసాద్, పెద్దలు ప్రకాశం, ఈరన్న మాట్లాడుతూ "చర్చి నిర్మాణానికి జక్కయ్య అందించిన ఆర్థిక సహాయం ఎంతో విలువైనదని, ఆయన క్రైస్తవ సోదరులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని" కొనియాడారు.అనంతరం జక్కయ్య మాట్లాడుతూ "దేవుని మందిర నిర్మాణం కోసం చేతనైన సహాయం చేయడం తన భాగ్యంగా భావిస్తున్నానని, క్రైస్తవ సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని" అన్నారు.

## చెట్నేహళ్లి గ్రామంలో పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ



మంత్రాలయం,శివసూర్య, ఆగస్టు 2:మంత్రాలయం మండలం చెట్నేహళ్లి గ్రామంలో నిర్వహించిన పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఓ.) కె. అరుణాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన రైతులకు పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.డి.ఓ. కె. అరుణాదేవి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల భూ హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. భూ రికార్డులను పారదర్శకంగా నిర్వహించడం, రెవెన్యూ సేవలను సకాలంలో ప్రజలకు అందించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. పట్టాదార్ పాస్‌బుక్ రైతుకు అత్యంత ముఖ్యమైన హక్కు పత్రం కావున దానిని భద్రంగా భద్రపరచుకోవాలని సూచించారు.భూ రికార్డులకు సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## చట్నీహళ్లిలో బస్సు ఢీకొని వ్యక్తి మృతి - గ్రామస్తుల ధర్నాతో యుద్ధ ప్రాతిపదికన స్పీడ్ బ్రేకర్లు



మంత్రాలయం,శివసూర్య, ఆగస్టు 2:మంత్రాలయం మండలం చట్నీహళ్లి గ్రామంలో ఆదివారం కర్ణాటక రాష్ట్రం రాయచూర్ డిపోకు చెందిన బస్సు గ్రామానికి చెందిన తిక్కస్వామి అనే వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తిక్కస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే



ఆగ్రహించిన గ్రామస్తులు డెడ్ బాడీతో జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. గ్రామంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు పట్టించుకోవడం లేదని, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు స్తంభించి తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.సమాచారం తెలుసుకున్న మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో చర్చించారు. స్పీడ్ బ్రేకర్లు వేయిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు. అనంతరం సిబ్బందితో కలిసి ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనాల రాకపోకలకు ఏర్పాట్లు చేశారు.ఘటనా స్థలాన్ని ఆదోని ఆర్డిఓ అరుణాదేవి, ఎమ్మార్వో రమాదేవి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను సిఐ దస్తగిరి బాబును, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్డిఓ అరుణాదేవి మాట్లాడుతూ "ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామస్తుల, సిఐ అభ్యర్థన మేరకు యుద్ధ ప్రాతిపదికన ప్రమాద నివారణ సూచిక బోర్డులు, కాంక్రీట్ స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించాం. ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు నిత్యం పర్యవేక్షిస్తారు" అని తెలిపారు.ఎమ్మార్వో రమాదేవి మాట్లాడుతూ "రహదారిపై వాహనదారులు వేగంగా వెళ్లవద్దు. ముఖ్యంగా మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు ప్రధాన కారణం. అదేవిధంగా గ్రామస్తులు కూడా రోడ్డు దాటేటప్పుడు అటు ఇటు చూస్తూ జాగ్రత్తగా నడవాలి" అని సూచించారు.ప్రమాద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు రెవెన్యూ, పోలీస్ అధికారులపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివారం సెలవుతో పోటెత్తిన భక్తులు - రాఘవేంద్ర స్వామి బృందావనానికి విశేష పూజలు



మంత్రాలయం,శివసూర్య, ఆగస్టు 2:మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఆదివారం సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. బృందావనానికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం బృందావనానికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారు కవచాలతో మృతిక బృందావనాన్ని అలంకరించి మంగళహారతులు సమర్పించారు. అనంతరం మృతిక బృందావనాన్ని బంగారు పల్లకిలో ఉంచి అశేష భక్తజన వాహిని నడుమ మఠ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. "గురు రాఘవేంద్ర" నామస్మరణతో భక్తులు గోవింద నామాలు పలుకుతూ ఊరేగింపులో పాల్గొన్నారు. రాత్రి శ్రీ మఠం ప్రాంగణంలో ఉత్సవమూర్తిని వివిధ రకాల పూలు, బంగారు ఆభరణాలతో అలంకరించి, చెక్క, బంగారు, వెండి నవరత్నాలతో తయారుచేసిన గజ వాహనంపై ఉంచి మఠం చుట్టూ ఊరేగించారు. రాఘవేంద్ర స్వామి నామస్మరణతో ప్రాంగణమంతా భక్తి పారవశ్యం నెలకొంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శ్రీ మఠం మేనేజర్ ఎస్.కె. శ్రీనివాసరావు, ఏఏవో మాధవ శెట్టి ప్రత్యేకంగా అన్న ప్రసాద కౌంటర్లు, సర్వదర్శన క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఐపీ నరసింహమూర్తి, వ్యాసరాజస్వామి, రాఘవేంద్రరావు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి అరెస్టులు... ప్రజాస్వామ్యానికి అర్ధరాత్రి చీకట్లు!

- వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్



ఆలూరు,శివసూర్య, ఆగస్టు 2:ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టును తీవ్రంగా ఖండించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని అర్ధరాత్రి వేళ అరెస్టు చేసిన ఘటన తీవ్ర ఆందోళన కలిగించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష ప్రజాప్రతినిధులతో వ్యవహరించే తీరు ఇదేనా అని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని అధికార యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వినియోగిస్తున్నారనే



అభిప్రాయం ప్రజల్లో బలపడుతోందని ఆమె అన్నారు, ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకలను అణచివేయడానికి అర్ధరాత్రి అరెస్టులు, బెదిరింపులు, ఒత్తిళ్లు వంటి చర్యలు అవలంబించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు."ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేను అర్ధరాత్రి అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటోంది? ప్రజల సమస్యలను ప్రశ్నిస్తే ఇదే పరిస్థితి ఎదురవుతుందా? అధికార అహంకారంతో వ్యవహరించే ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని" అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ప్రజాస్వామ్యంలో విభిన్న స్వరాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని, కానీ ప్రస్తుతం ప్రశ్నించే వారిపై ఒత్తిడి తెచ్చే ధోరణి కనిపిస్తోందనే ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలను చట్టపరమైన చర్యల రూపంలో పరిష్కరించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తాయని ఆమె అన్నారు.అధికారం శాశ్వతం కాదు... ప్రజా తీర్పే శాశ్వతం. అధికారం మదంతో వ్యవహరించే ప్రతి ప్రభుత్వానికి ప్రజలే అంతిమ న్యాయమూర్తులని, అధికార బలం ఎంత ఉన్నా ప్రజా బలం ముందు నిలవదని కురువ శశికళ కృష్ణమోహన్ వ్యాఖ్యానించారు.చట్టం అందరికీ సమానంగా వర్తించాలే తప్ప రాజకీయ ప్రత్యర్థులపై మాత్రమే ఎంపిక చేసుకుని అమలు చేయకూడదని ఆమె డిమాండ్ చేశారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టుకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచి పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.రాజకీయ కక్షసాధింపులకు తావులేకుండా రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడాలని, ప్రతిపక్షాల పట్ల కక్షపూరిత ధోరణిని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## నషా ముక్త్ యువ ప్రచారంలో యువత చురుకైన భాగస్వామ్యం




గుంటూరు,శివసూర్య,ఆగస్టు 2: మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. నషా ముక్త్ యువ






ప్రచారంలో భాగంగా శనివారం గుంటూరులోని భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్, గుంటూరు మరియు ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశంలోని యువతను వర్చువల్ విధానంలో ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం, ఆరోగ్యకరమైన జీవనశైలి, యువత బాధ్యతలపై సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి మేరా యువ భారత్ , గుంటూరు డిప్యూటీ డైరెక్టర్ కిరణ్మయి దేవిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ఏ. సంతోష్ కుమారి పాటు, అధికారులు, కళాశాల సిబ్బంది మరియు యువత పాల్గొన్నారు.ఈ సందర్భంగా నషా ముక్త్ యువ ప్రచారంలో చురుకుగా పాల్గొన్న యువతకు పాల్గొనడం ధృవీకరణ పత్రాలు అందజేశారు. మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణం కోసం యువతను భాగస్వాములను చేస్తూ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్, గుంటూరు ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి తెలిపారు

## గ్రామదేవతల అనుగ్రహంతో కురిసిన వర్షం

---ఆనందం వ్యక్తపరిచిన రైతులు



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 02: మెళియాపుట్టి మండలం పట్టుపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి రైతులు ఆనందం వ్యక్తపరిచారు. గత 20 రోజుల నుంచి వర్షాలు లేక వరి నాట్లు చనిపోతున్న పరిస్థితిలో ఉన్న సందర్భంగా గ్రామంలో గ్రామ పెద్దలు, పురోహితులు, గ్రామ నాయుడు ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు చల్లదనం చేశారు. ఈ సందర్భంగా వర్షం కురవడంతో గ్రామస్తులు ఆనంద వ్యక్తుపరుస్తూ గ్రామ దేవతల అనుగ్రహంతో వర్షం కురిసిందని పలువురు పూర్వీకులు అంటున్నారు. గ్రామానికి చెందిన పాతపట్నం అమ్మ తల్లి, రాయి పోలమ్మ తల్లి, పవిడమ్మ తల్లికి మహిళలు పెద్ద సంఖ్యలో పసుపు నీళ్లతో, మురాటలు, ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు.

## దేశానికి సేవలందించిన విశ్రాంతి జవాన్ కి ఘనస్వాగతం



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 02:మెళియాపుట్టి మండలం పట్టుపురం గ్రామానికి చెందిన మండల షణ్ముఖరావు 24 సంవత్సరాలు దేశ సేవకు అంకితమై పదవి విరమణ పొందిన విశ్రాంతి జవాన్ కి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. వివరాలకు వెళితే... గ్రామానికి చెందిన మండల లక్ష్మీనారాయణ, శాంతమ్మ దంపతుల కుమారుడు ఆదివారం పదవీ విరమణ పొంది గ్రామానికి వస్తున్న సందర్భంగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. లక్ష్మీనారాయణ కు నలుగురు కుమారులు పెద్ద కుమారుడు వ్యవసాయంపై ఆధారపడి ఉండి, తోటి అన్నదమ్ములకు దేశ రక్షణ కై పంపించారు. వీరిలో చిన్న కుమారుడు విశ్రాంతి జవాన్ షణ్ముఖరావు ఆదివారం పదవి విరమణ పొంది గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆయనకు సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రక్షణ కోసం ప్రాణాలను సైతం అర్పించిన మాలాంటి జవాన్లకు గ్రామస్తులు ఇంతటి ఆప్యాయతగా ఘన స్వాగతం పలికినందుకు అందరికీ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తూ... తల్లికి వందనం చేశాడు. ఈ కార్యక్రమంలో అన్నదమ్ములు మండల వాసుదేవరావు, సంపత్ కుమార్, చిరంజీవి, విజయ్ కుమారి, స్వాతి, శ్రీలత, గంగాధర్ రావు, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## 21 మంది పేకాటరాయుళ్ల అరెస్టు నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం.



నారాయణఖేడ్ పట్టణంలో పేకాడుతున్నట్టు రహస్య సమాచారం మేరకు ఎస్ఐ శ్రీశైలం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సంబంధించిన సిబ్బంది హరి.రాహుల్. సంకీర్తన రెడ్డి.శ్రీకాంత్.పరమానందం.ప్రవీణ్. దాడులు నిర్వహించగా పేకాడుతున్నటువంటి 21 మందిని అరెస్టు చేశామని ఎస్సై శ్రీశైలం తెలపడం జరిగింది వారి వద్ద గల3, 52.000 నగదును స్వాధీనం చేసుకున్నారు అనంతరం నిందితులపై జూద నిరోధక చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీశైలం తెలపడం జరిగింది. నారాయణఖేడ్ మండల పరిధిలో ఎక్కడైనా జూదం వాడితే తమకు తెలియజేయాలని ఎస్సై తెలపడం జరిగింది.

## పోచమ్మ దేవాలయంలో సీసీ ప్లాట్‌ఫారం , గ్రానైట్ బహుకరణ పసునూరు నవీన్ కుమార్ ఒక లక్ష ఆర్థిక సాయం



పాలకుర్తి ఆగస్టు 2పాలకుర్తి గ్రామంలోని శ్రీ పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సీసీ ప్లాట్‌ఫారం నిర్మాణం చేపట్టారు. ఈ సేవా కార్యక్రమానికి దాతగా కాటబత్తిని రమేష్ కుమారుడు సూర్య నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు.అదేవిధంగా, దేవాలయ అభివృద్ధికి బి ఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ తండ్రి జ్ఞాపకార్థం సుమారు రూ.1 లక్షల వ్యయంతో గ్రానైట్ ఏర్పాటు చేయిస్తానని అన్నారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ మాట్లాడుతూ గ్రామ దేవాలయాల అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయం అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. సహకరించిన దాతలందరికీ గ్రామపంచాయతీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదేపాక కిరణ్, వార్డు సభ్యులు మామిండ్ల కవిత--శోభన్ బాబు, దాసరి అనూష--మధు, సలేంద్ర కళ్యాణి--సందీప్, కామారపు సునీల్, సలేంద్ర రమా--సోమన్న, కమ్మగాని సుధాకర్ గౌడ్, నెమరుగమ్మల శ్రీనివాసరావు, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కత్తి దస్తగిరి, ఎల్లమ్మకంటి స్వప్న సతీష్ టిఆర్ఎస్ నాయకులు వీరామనేని సోమేశ్వరరావు, రామకృష్ణ,కోల నారాయణ, మనోహర్,తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆషాఢ మాస బోనాల వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.





శంకరంపేట్ మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ కోటమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బోనాల వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోటమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ఆషాఢ మాసంలో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలందరిపై కోటమ్మ తల్లి చల్లని చూపు ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.గ్రామ ప్రజలకు, భక్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాల్లో ఐక్యత, భక్తిభావం పెంపొందించడానికి ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సి డి సి మాజీ చైర్మన్ నరసింహారెడ్డి. నారా గౌడ్.సంగమేశ్వర్ సెట్ .పెరమండ్లు గౌడ్. మధుసూదన్ .వెంకట్రావు.జైపాల్.అనంతరావు.శీను.సుభాష్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షిస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం: సర్పంచ్ నాతాల పద్మమ్మ





చివ్వేంల, ఆగస్టు 2తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని చివ్వేంల మండలం గుంపుల గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాతాల పద్మమ్మ గ్రామ పెద్దలు, మహిళలతో కలిసి మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాతాల పద్మమ్మ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. చెట్లే మానవాళికి ప్రాణాధారం అని, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో వాటి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని, ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను నాటి పెంచాలని పిలుపునిచ్చారు.గ్రామాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

## అంతర్జాతీయ స్నేహ దినోత్సవ వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు.



"స్నేహం అంటే కేవలం ఒక బంధం కాదు... జీవితాంతం నిలిచే నమ్మకం, ప్రేమ, తోడ్పాటు." ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ స్నేహ దినోత్సవం (ఖీతీఱవఅఎంఫ్రఅజూ ఋఎ) జరుపుకుంటారు. 2026లో ఈ దినోత్సవం ఆగస్టు 2న వచ్చింది. ఈ సందర్భంగా స్నేహితుల మధ్య ప్రేమ, విశ్వాసం, పరస్పర గౌరవం, సహకారం వంటి విలువలను గుర్తుచేసుకుంటూ ఈ ప్రత్యేక రోజును ఆనందంగా జరుపుకుంటారు. కష్టసుఖాల్లో అండగా నిలిచే బంధమే నిజమైన స్నేహం. స్నేహం మన జీవితానికి ఆనందం, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని అందించే అమూల్యమైన వరం. మంచి స్నేహితులు మన వ్యక్తిత్వ వికాసానికి, విజయానికి బలమైన ఆధారం. అందరం స్నేహితులను ప్రేమిద్దాం, నమ్మకాన్ని నిలబెట్టుకుందాం, మన బంధాలను మరింత బలపరుచుకుందాం. మీ జీవితంలో ఆనందం, ఆరోగ్యం, విజయాలను నింపే మంచి స్నేహితులు ఎల్లప్పుడూ మీతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీకు, మీ కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ స్నేహ దినోత్సవ శుభాకాంక్షలు! ???? ఈ సందేశాన్ని మీ స్నేహితులతో పంచుకొని స్నేహం విలువను మరింత మందికి తెలియజేద్దాం.అని తెలుపుతూ నియోజకవర్గం మిత్రుల మధ్య కేక్ కోయించి అందరికి తినిపిస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ అలింగానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బాణాపురం రాజు. శరత్.మధుసూదన్ రెడ్డి. గోపీ రెడ్డి. తుకారం. తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సింగిల్ విండో అధ్యక్షుడు.



ఎల్లారెడ్డిపేట, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఉప్పుల నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులను ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి ఆదివారం పరామర్శించారు.మృతురాలి భర్త ఉప్పుల నారాయణతో పాటు కుటుంబ సభ్యులు నరేందర్, నరేష్, బండారి బాల్‌రెడ్డిలను కలిసి ఆయన సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పి, మనోధైర్యంతో ఉండాలని సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో చింతకింది బాలకిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3 లక్షలతో బోరు మోటారుకు భూమి పూజ.



ఎల్లారెడ్డిపేట్. ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జడ్పీ నిధులతో రూ.3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బోరు మోటారుకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూడిది రాజేందర్, గ్రామ సర్పంచ్ సరోజతో కలిసి భూమి పూజ చేశారు. ప్రాథమిక పాఠశాలలో బోరు మోటార్ అవసరాన్ని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్కే సాబేరా



బేగంకు తెలియజేయగా, ఆమె జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు తాగునీటి సమస్య తీరనుందని, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెట్టి కిషన్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు న్యాలపల్లి శ్రీనివాస్ చారి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ భాస్కర్ జాదవ్, తిమ్మాపూర్ ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్, బాకూరుపల్లి ఉపసర్పంచ్ పడిగల రవీందర్ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మండే శ్రీను, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ బాబు, జజ్జరి మల్లయ్య, భూక్యా శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదిర గ్రామంలో ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.



ఎల్లారెడ్డిపేట, ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ నమోదు ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఓటర్ నమోదు గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించిన నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని, ఎవరూ ఈ అవకాశాన్ని వదులుకోరాదని తెలిపారు.పరిశీలన అనంతరం గ్రామ నాయకులు సూడిది రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ సొసైటీబోడుప్పల్ రి.నెం.198/95

అధ్యక్షులు తోటకూర చందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వేమునూరి మురళీధర్



ఆగస్టు 3, .. బోడుప్పల్ శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం తేది 2.8.2026 ఆదివారం ఉదయం 10:00 గంటలకు కమ్యునిటీ హాల్ లో జరిగింది. ఇట్టి సమావేశానికి సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కాలనీ లోని సమస్యలు తెలియ జేశారు. గత ఎన్నికల సమయం గడిచి పోయినందున నిబంధనావళి ప్రకారం కొత్త కమిటీని ఎన్నుకోవాలని తీర్మానం చేసి ఎన్నికల నిర్వహణకు ముగ్గురితో కమిటీ వేయడం జరిగింది. ప్రొఫెసర్ ఆంజనేయులు, డాక్టర్ బి. రాంచంద్రం, గంగాధర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గా నియమించడమైనది. వారు సుహృద్భావ వాతావరణం లో అందరి అభిప్రాయాలు తీసుకుని అధ్యక్షులు గా తోటకూర చందర్ యాదవ్ ను , ప్రధాన కార్యదర్శి, వేమునూరి మురళీధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంచి వాతావరణం లో ఎన్నికలునిర్వహించిన కమిటీ కి సభ్యులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధికి తోడ్పడుతామని ఎల్లవేళలా కాలనీ సమస్యలను పరిష్కరిస్తామని అభివృద్ధి పథంలో నడిపిస్తామని కాలనీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## యుగంధర్ యాదవ్‌ను ఘనంగా సన్మానించిన శంకర్ నాయక్

ఎస్ సి ఆర్ ఎమ్ యు జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా నియామకం పట్ల మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అభినందనలు



2 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మహబూబాబాద్: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ (ఎస్ సి ఆర్ ఎమ్ యు )వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ యుగంధర్ యాదవ్‌ను జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా నియమించిన సందర్భంగా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా యుగంధర్ యాదవ్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్‌లో చురుకుగా పనిచేస్తూ, ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న యుగంధర్ యాదవ్‌కు జోనల్ స్థాయిలో కీలక బాధ్యతలు లభించడం అభినందనీయమని శంకర్ నాయక్ అన్నారుయుగంధర్ యాదవ్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ఉద్యోగుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో యూనియన్ నాయకత్వం మరింత బలోపేతం కావాలని కోరారు

ఈ సందర్భంగా యుగంధర్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించిన యూనియన్ నాయకత్వానికి, తనను సన్మానించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో కూడా రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తానని అన్నారు.

## శనిగపురంలో భక్తిశ్రద్ధలతో శ్రీరామ కలశం అందజేత

2 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మానుకోట జిల్లా శనిగపురం గ్రామ రామాలయంలో దేవాలయం పూజారి బొల్లోజు శ్రీనివాస్ చే వికాస తరంగిణి మానుకోట శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో శ్రీరామ హృదయ కలశపూజ, భక్తులు శ్రీరామ జయ జయ రామ అనే నామాలు భక్తిశ్రద్ధలతో పలుకుతూ కలశ పూజలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి పద్మం ఉపేంద్రమ్మ, కోశాధికారి చిట్టి మల్ల శ్రీను మానుకోట వికాస తరంగిణి బాధ్యులు ఇమ్మడి రవికుమార్, రూపి రెడ్డి శ్రీలత, కోశీడ్లే వెంకటేశ్వర్లు, దారా ఇందు భారతి, గుదే శ్రీనివాసు, కొండే బద్రినాథ్ , శ్రీరామ్ పురుషోత్తం భక్తులు ఆరే అరుణ, రామిశెట్టి ఝాన్సీ మరియు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు.బద్రి , శ్రీరామ్ పురుషోత్తం భక్తులు ఆరే అరుణ, రామిశెట్టి ఝాన్సీ మరియు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు.

## స్నేహ బంధానికి ప్రతీకగా... స్నేహితుల దినోత్సవ వేళ

--ఎమ్మెల్యే ఎంజీఆర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన హైదరాబాద్ స్నేహితులు



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 02: పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి స్నేహితులు స్నేహితుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) ని హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ లో ఆయన ఆత్మీయ స్నేహితులు బామిడి రాజు (ఎం.పీ.హెచ్ డెవలపర్స్), పడ్డ లోకేశ్వరరావు (ఎస్.ఆర్.ఎల్.టి ఇన్‌ఫ్రా), శ్రీరామ్ రమణారావు (శ్రీ సాయిరాం కన్స్ట్రక్షన్స్), రెంటికోట మాధవరావు (రాఘవ డెవలపర్స్), గుంపు భాస్కరరావు (శ్రీరామ డెవలపర్స్) ఎమ్మెల్యే గారిని స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కన్నతల్లికి, స్నేహితులకు మించినది ప్రపంచం మరొకటి లేదని అన్నారు. ప్రతి మనిషికి స్నేహితులు ఎంతో అవసరమని, స్నేహంలో ఉన్న ఆనందం మరి ఎందులో రాదని, స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులను కలిసి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## అయిజ లో ఘనంగా స్నేహితులరోజు.



అయిజ (శివసూర్య )జోగులాంబ గద్వాల జిల్లా అయిజ లో స్నేహ బందు కమిటి సభ్యులు 1988 ఎస్ ఎస్ సి బ్యాచ్ వారు ఘనంగా స్నేహితులరోజు వేడుకలు జరుపుకున్నారు. వీరు వివిధ రంగాలలో ఉన్న, ప్రతి సంవత్సరం ఆగస్ట్ మొదటి ఆదివారం లో కలుసుకొని సంబరాలు జరుపుకుంటారు. వీరి బృందం లో ఎవరైనా కష్టం లో ఉంటే ఆదుకుంటారు పలు సేవా కార్యక్రమాలు చేస్తారు.వీరిని పలువులు ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు.

## చట్టాలు.. కొందరికి చుట్టాలయ్యాయి,చట్టం ముందు అందరూ సమానులే

**అవినీతి, అక్రమాలు చేస్తే కఠినంగా శిక్షించాలి బోడుప్పల్లో 389వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల రాజకీయ నాయకులు ప్రజలకు జవాబుదారులుగా ఉండాలి**

**- మేడ్చల్ జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ గోనె శ్రీనివాస్**



ఆగస్టు 3, బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 389వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ గోనె శ్రీనివాస్, అడ్వకేట్ కిరణ్ పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించి, భారత రాజ్యాంగ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గోనె శ్రీనివాస్ మాట్లాడుతూ తన జీవితాన్ని త్యాగం చేసి భారతదేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా భారతీయులందరికీ సమానమైన హక్కులు కల్పించబడ్డాయని, నేడు రాజ్యాంగంలోని చట్టాలు కొందరికి చుట్టాలయ్యా యని, బడుగు, బలహీన వర్గాలకు సరైన న్యాయం జరగడం లేదని, తన, మన తేడా లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతి, అక్రమాలకు పాల్పడిన రాజకీయ నేతలను కఠినంగా శిక్షించాలని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా రాజ్యాంగానికి లోబడే పనిచేయాలని గోనె శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గరుగుల యాకయ్య, రాపోలు వెంకటేష్, సాయి బండారి,చిల్ల అంజయ్య, రామకృష్ణ, గల్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బోరంచ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని ఈరోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని, గ్రామాలు సుభిక్షంగా విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం బోరంచ గ్రామానికి చెందిన ఆప్తులు శేఖర్ రెడ్డి గారు ఆత్మీయంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు, ప్రజలతో ముచ్చటించి వారి కుశలప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిస్వార్థ బంధమే స్నేహ బంధం రోటరీ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం




2 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ నిస్వార్థ బంధమే స్నేహ బంధమని మహబూబాబాద్ రోటరీక్లబ్ అధ్యక్షులు దూదికట్ల సత్యం అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నెహ్రూ సెంటర్లో ప్రజలకు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి మిఠాయిలు పంచి ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రధానకార్యదర్శి శంతన్ రామరాజు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి చార్టర్ ప్రెసిడెంట్ మాలె నాగేశ్వర్రావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా రోటరిక్లబ్ అధ్యక్షులు దూదికట్ల సత్యం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం జరుపుకుంటారన్నారు. స్నేహం అనేది మనిషి జీవితంలో అత్యంత విలువైన బంధాలలో ఒకటన్నారు. సుఖదుఃఖాల్లో అండగా నిలిచే నిజమైన స్నేహితుడు జీవితానికి గొప్ప బలమన్నాడు. కులం, మతం, ప్రాంతం అనే తేడాలు లేకుండా మనుషులను కలిపే శక్తి స్నేహానికి ఉందని పేర్కొన్నారు. పరస్పర విశ్వాసం, ప్రేమ, గౌరవం, సహకారం స్నేహానికి పునాదులని అన్నాడు యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో స్నేహం కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు. సమాజంలో ఐక్యత, సామరస్యానికి స్నేహబంధాలు దోహదపడతాయని అన్నాడు.ఇందుకనుగుణంగానే రోటరీ ఇంటర్నేషనల్ మానవాళి ఐక్యతకు స్నేహానికి కృషి చేస్తోందన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పాత స్నేహాలను గుర్తు చేసుకుంటూ కొత్త స్నేహాలకు కూడా స్వాగతం పలకాలని కోరారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ద్వారా స్నేహం యొక్క గొప్పతనాన్ని చాటాలని స్నేహితుల మధ్య పరస్పర అవగాహన, నమ్మకం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారుఇంకా ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ముల్లంగి మోహన్ రెడ్డి, సీనియర్ రొటీరియన్లు తోర్నాల నగేష్ కుమార్, బోనగిరి గిరిధర్ గుప్తా, కొడారి నాగేందర్, బొల్లం శ్రీనివాస్, గూడూరు నాగేశ్వర్రావు, కళ్లెం వెంకట్ రెడ్డి, సాధు మహిపాల్ రెడ్డి, బోయినపల్లి సతీష్ రావు, ఇమ్మడి కృష్ణమూర్తి, కట్ల వెంకన్న, పురజనులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ కోచింగ్ ప్రవేశ (స్క్రీనింగ్) పరీక్ష విజయవంతం

1,058 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు



2 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్, సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) ఉద్యోగాల కోసం నిర్వహించనున్న ఉచిత కోచింగ్ కార్యక్రమానికి సంబంధించిన ప్రవేశ (స్క్రీనింగ్) పరీక్ష నేడు (ఆదివారం) విజయవంతంగా నిర్వహించబడిందిమహబూబాబాద్ పట్టణంలోని మహర్షి విద్యాలయం, శ్రీ చైతన్య టెక్నో స్కూల్, శ్రీ చైతన్య హై స్కూల్, అలాగే తొర్రూరు పట్టణంలోని సమత డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,058 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై ఉత్సాహంగా పరీక్ష రాశారుపరీక్షా కేంద్రాల వద్ద జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టడంతో పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసింది. అభ్యర్థులకు అవసరమైన సూచనలు అందించడంతో పాటు, రవాణా సౌకర్యం అవసరమైన వారికి సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా వాహన సౌకర్యం కల్పించారు. పరీక్ష నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి పరీక్షను విజయవంతంగా నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లా పోలీస్ శాఖ నిరుద్యోగ యువతకు ఉచితంగా కోచింగ్ అందించడం ద్వారా పోలీస్ ఉద్యోగాల సాధనకు తోడ్పడటం ఆనందంగా ఉందన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారుపరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరీక్షా కేంద్రాల యాజమాన్యాలకు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ అభినందనలు తెలిపారు. అలాగే పరీక్షకు హాజరైన 1,058 మంది అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రానున్న కోచింగ్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.



# పద్మశాలి సమాజ ఐక్యతను కాపాడుకుందాం అసత్య ప్రచారాలను నమ్మవద్దు



2 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ అఖిలభారత పద్మశాలి సంఘము అనుబంధం తెలంగాణ ప్రాంతం పద్మశాలి సంఘము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ చిలుకమారి వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశంలో ఇటీవల కొందరు వ్యక్తులు మరియు వర్గాలు పద్మశాలి సమాజం పేరుతో వివిధ ప్రకటనలు, కరపత్రాలు, సమావేశాలు నిర్వహిస్తూ సభ్యుల్లో అయోమయం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కార్యవర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.పద్మశాలి సమాజం విశ్వాసాన్ని దెబ్బతీసే ఎలాంటి ప్రచారాన్నైనా సభ్యులు అప్రమత్తంగా పరిశీలించాలని జిల్లా కార్యవర్గం విజ్ఞప్తి చేస్తోంది. సంఘం పేరుతో ఎవరైనా అధ్యక్షులమని, ప్రతినిధులమని లేదా అధికారిక బాధ్యులమని ప్రకటించుకుంటే, వారు ఈ క్రింది అంశాలపై బహిరంగంగా స్పష్టత ఇవ్వాలని జిల్లా కార్యవర్గం డిమాండ్ చేస్తోంది1. వారు ప్రస్తుతం ఏ సంఘానికి అధికారికంగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.?2. వారి ఎన్నికలు ఎప్పుడు, ఎక్కడ జరిగాయి.?3. వారి పదవీకాలం ఎంత.?4. వారి అధికారిక ఎన్నికల తీర్మానాలు, ధృవపత్రాలు మరియు సంఘం రాజ్యాంగబద్ధమైన గుర్తింపు ఏమిటి.?5. పద్మశాలి సమాజం సంఘం పేరు చెప్పడం ఒక్కటే సరిపోదు. చట్టబద్ధమైన గుర్తింపు, పారదర్శకత మరియు సభ్యుల విశ్వాసమే నిజమైన నాయకత్వానికి ప్రమాణాలు.? ఇటీవల 100 ఎకరాల టెక్స్టైల్ పార్కు పేరుతో జరుగుతున్న ప్రచారంపై కూడా కార్యవర్గం స్పందించింది. గతంలో టెక్స్టైల్ పార్కులకు సంబంధించిన కార్యక్రమాల్లో పెట్టుబడులు పెట్టిన కొందరు సభ్యులు ఇప్పటికీ తమ పెట్టుబడులపై సందేహాలు, ఇబ్బందులు వ్యక్తం చేస్తున్నారని సమావేశంలో ప్రస్తావించబడింది అందువల్ల కొత్తగా ఎటువంటి టెక్స్టైల్ పార్కు లేదా ఇతర భారీ ప్రాజెక్టు పేరుతో ప్రచారం చేసినా, ముందుగా ఈ వివరాలను ప్రజల ముందుంచాలని కార్యవర్గం స్పష్టం తెలిపింది. ప్రభుత్వ ఉత్తర్వులు భూమి కేటాయింపు పత్రాలు సంబంధిత శాఖల అనుమతులు ప్రాజెక్టు అమలు సంస్థ వివరాలు పెట్టుబడిదారుల హక్కులు మరియు భద్రత పూర్తి ఆర్థిక పారదర్శకత ఈ వివరాలు లేకుండా ఎవరూ సభ్యత్వ రుసుములు, విరాళాలు లేదా పెట్టుబడుల పేరుతో ఎటువంటి ఆర్థిక లావాదేవీలు చేయవద్దని పద్మశాలి కుల బాంధవులకు కార్యవర్గం విజ్ఞప్తి చేస్తోంది తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఎవరితోనూ వ్యక్తిగత విభేదాలు కోరుకోవడం లేదు. అయితే సమాజంలో సంఘం పేరు ఉపయోగించి జరిగే ప్రతి కార్యక్రమం పారదర్శకంగా, చట్టబద్ధంగా మరియు సభ్యుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉండాలని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము పద్మశాలి సమాజ కష్టార్జిత ధనం పవిత్రమైనది. దానిని ఏ కార్యక్రమంలో పెట్టుబడి పెట్టే ముందు పూర్తి వివరాలు తెలుపడం సంఘం బాధ్యత, తెలుసుకోవడం ప్రతి సభ్యుని బాధ్యత రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి నాయకత్వంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి విద్య, ఉపాధి, సంక్షేమం మరియు సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోంది. మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సమాజం కూడా ఐక్యంగా ముందుకు సాగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్యవర్గం పిలుపునిచ్చింది ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అనుమల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గద్దె రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాల సాగర్, పోప అధ్యక్షులు కురుమ యోగేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, కోశాధికారి బొమ్మ వెంకటేశ్వర్లు, మార్కండేయ ఆలయ ట్రస్ట్ చైర్మన్ కైరం కొండ వీరన్న, జిల్లా యువజన అధ్యక్షులు అనుమాల సిద్దార్థ, ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాస్,కారంపూడి ఉపేందర్ ,యువజన కార్యదర్శి గడిల వినోద్, కోశాధికారి మెతుకు భాస్కర్,మల్సూర్ , జిల్లా పోప కార్యదర్శి కోటా కనకయ్య, మండల అధ్యక్షులు కందగట్ల విజయకుమార్, మండల గౌరవ అధ్యక్షులు ములుక కృష్ణమూర్తి, పట్టణ కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, కోశాధికారి కల్వకుంట్ల శ్రీనివాస్, జిల్లా బాధ్యులు అందే భాస్కర్ మరియు జిల్లా వ్యాప్తంగా పలువురు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు

**జిల్లా కార్యవర్గం విజ్ఞప్తి:**

అధికారిక పత్రాలు చూడండి -- పారదర్శకతను డిమాండ్ చేయండి -- వదంతులను నమ్మవద్దు -- సమాజ ఐక్యతను కాపాడండి.ఐక్యతే మన బలం... పారదర్శకతే మన నినాదం... పద్మశాలి సమాజ సంఘం అభివృద్ధే మన లక్ష్యం అని బాధ్యులు తెలిపారు

## అయోధ్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

**అధ్యక్షుడిగా కట్టేకోల దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా జె. ఆంజనేయులు**



జులై 3, అయోధ్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ప్రజాస్వామ్యబద్ధంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. కాలనీ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకుని బరిలోకి దిగిన కట్టేకోల దేవేందర్ అధ్యక్ష పదవికి 19 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.ప్రధాన కార్యదర్శి పదవికి జరిగిన పోటీలో జె. ఆంజనేయులు 3 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.వీరితో పాటు ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులను కూడా కాలనీ వాసులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు కాలనీ ప్రజలు అభినందనలు తెలియజేస్తూ, అయోధ్య కాలనీ అభివృద్ధికి నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు కట్టేకోల దేవేందర్, ప్రధాన కార్యదర్శి జె. ఆంజనేయులు మాట్లాడుతూ, కాలనీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా సేవలందిస్తామని, కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

## 31 సంవత్సరాల సుదీర్ఘ సేవలకు గౌరవంగా జిల్లా ఖజానా అధికారి వెంటపల్లి సత్యనారాయణకు ఘన సన్మానం



2 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మహబూబాబాద్ జిల్లా ఖజానా అధికారి (డిస్ట్రిక్ట్ ట్రీసరీ ఆఫీసర్ )గా 31 సంవత్సరాలపాటు అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణతో విశిష్ట సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన వెంటపల్లి సత్యనారాయణను ఈ రోజు మహబూబాబాద్ జిల్లా టీజీవో ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా టీజీవో అధ్యక్షులు మహ్మద్ రఫీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడిందిఈ కార్యక్రమానికి రాష్ట్ర టీజీవో అధ్యక్షులు మరియు రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, వెంటపల్లి సత్యనారాయణ అందించిన సుదీర్ఘ సేవలను ప్రశంసించారు. సీఈఓ , జిల్లా పరిషత్ ఽ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), మహబూబాబాద్ పురుషోత్తం ప్రత్యేక అతిథిగా పాల్గొని, ప్రభుత్వ సేవలో ఆయన చూపిన నిబద్ధత, కర్తవ్యనిష్ఠ, పరిపాలనా దక్షతను కొనియాడారుఈ సన్మాన కార్యక్రమంలో ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయభాస్కర్, టీఎన్జీఓ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వడ్డబోయిన శ్రీనివాసరావు, టీజీవో మహబూబాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వేల్పుల శ్రీనివాస్, మాజీ టీజీవో నాయకులు ఖాజామియా, టీజీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సతీష్, పెన్షనర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మైసా నాగయ్య, వీరయ్య, ఎన్.వి. కృష్ణారావు, దాస్రు, వెంకన్న, దుర్గా ప్రసాద్, గణేష్ టీజీవో నాయకులు పాల్గొని వెంటపల్లి సత్యనారాయణను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారుఅదేవిధంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఖజానా శాఖ అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన అధికారులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వెంటపల్లి సత్యనారాయణ తన 31 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో నిష్కళంకమైన సేవలు, పారదర్శక పరిపాలన, కర్తవ్యనిష్ఠ, మానవీయ విలువలతో ప్రతి ఒక్కరి మన్ననలు పొందిన ఆదర్శ అధికారిగా నిలిచారని కొనియాడారు. ఆయన సేవలు భావితర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం, కుటుంబ సౌఖ్యాలతో నిండి ఉండాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.

## నేడు బైక్ ర్యాలీ, సభను విజయవంతం చేయండి.

## గూడూరు వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి బూదూరు గురవయ్య




గూడూరు - ( ):డీఎస్సీ ఫలితాల అవకతవకలపై వైసిపి పార్టీ ఆధ్వర్యంలో మూడో తేదీ సోమవారం ఉదయం గూడూరు పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి విద్యార్థినీ విద్యార్థులు యువకులు పాల్గొని విజయవంతం చేయాలని గూడూరు నియోజకవర్గ వైసిపి పార్టీ నూతన ఇంచార్జి బూదూ రు గురవయ్య కోరారు .గూడూరు పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి గురవయ్య మాట్లాడుతూ డీఎస్సీ అవకతలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంపై నేడు గూడూరు పట్టణంలోని పివిఆర్ కళ్యాణమండపంలో సమావేశం నిర్వహిస్తున్నామని, ముందుగా సాదుపేట సెంటర్ నుండి బైక్ ర్యాలీ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ,ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డి, మేరీగ మురళీధర్,నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు .ఈనెల ఆరో తేదీ నుండి 9వ తేదీ వరకు రిలే దీక్షలు జరుగుతాయని విద్యార్థిని విద్యార్థులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు రెడ్డి ,కృష్ణయ్య , మహేంద్ర ,తదితరులు పాల్గొన్నారు .

## మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



ధర్మవరం, ఆగస్టు 02; ((: చెన్నేకొత్తపల్లి మండలంలోని జడ్పీ హైస్కూల్ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు జయసింహ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండికోట హాస్పిటల్ యజమాని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో శిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు. మహిళలకు డాక్టర్ దుర్గ ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాల వెంకటేశులు, చంద్రశేఖర్, పెద్దారెడ్డి, శెట్టిపి రామిరెడ్డి, లక్ష్మయ్యతో పాటు గండికోట హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీజీఎస్-365 కెమెరాలతో చోరీ ఛేదన.. రెండు గంటల్లోనే వాహన దొంగ అరెస్ట్

దొంగిలించిన టీవీఎస్ ఎక్సెల్ స్వాధీనం

-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వన్టౌన్ సీఐ రెడ్డప్ప సూచన



ధర్మవరం, ఆగస్టు 2; (ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పార్క్ చేసి ఉంచిన టీవీఎస్ ఎక్సెల్ మోటారు వాహనాన్ని దొంగిలించిన నిందితుడిని ఆర్టీజీఎస్-365 సీసీ కెమెరాల సహకారంతో రెండు గంటల్లోనే అరెస్ట్ చేసి, దొంగిలించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వన్టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 1న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పార్క్ చేసిన టీవీఎస్ ఎక్సెల్ మోటారు వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించగా, బాధితుడు వెంకట చలపతి వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు వేగంగా స్పందించి, ఆర్టీజీఎస్-365 సీసీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి నిందితుడిని గుర్తించారు. అనంతరం సుమారు రెండు గంటల్లోనే అతడిని అదుపులోకి తీసుకుని, దొంగిలించిన టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ రెడ్డప్ప మాట్లాడుతూ, ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లోనే పార్క్ చేయాలని, తప్పనిసరిగా లాక్‌లు వేయాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కుటుంబ కలహాలకు కౌన్సిలింగ్‌తో పరిష్కారం

**38 దంపతులను రాజీ చేసి కొత్త జీవితానికి బాటలు - వన్టౌన్ సీఐ రెడ్డప్ప**




ధర్మవరం, ఆగస్టు 2భార్యాభర్తల మధ్య తలెత్తే విభేదాలను పరిష్కరించి, వారిని తిరిగి కలపడమే పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం ప్రధాన లక్ష్యమని వన్టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు.పట్టణంలోని వన్టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, కౌన్సిలింగ్ నిర్వహించే విధానాన్ని వివరించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు 38 మంది దంపతుల కేసుల్లో కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని రాజీ చేసి కొత్త జీవితానికి బాటలు వేసినట్లు సీఐ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఇషాక్, పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సభ్యులు రిటైర్డ్ హెడ్‌మాస్టర్ చలపతి, న్యాయవాది బాలసుందరి, పాత్రికేయుడు రాఘవ పాల్గొన్నారు.

## స్పందన హాస్పిటల్ ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

**236 మందికి షుగర్, బీపీ పరీక్షలు -- అవసరమైన వారికి ఉచిత ఫాలోఅప్ పరీక్షలు**




ధర్మవరం, ఆగస్టు 2; : ధర్మవరం పట్టణంలోని కొత్తపేట రైల్వే స్టేషన్ సర్కిల్ సమీపంలోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల వద్ద స్పందన హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత షుగర్, బీపీ పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించినట్లు ఆసుపత్రి అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిబిరంలో మొత్తం 236 మందికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. పరీక్షల్లో షుగర్ స్థాయిలు అధికంగా ఉన్న వారికి మరుసటి రోజు స్పందన హాస్పిటల్‌లో ఉచితంగా మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్పందన హాస్పిటల్ వైద్యులను స్థానికులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పందన హాస్పిటల్ సిబ్బంది రాము, దిల్దార్, షారిక్, చందన, సుకన్, యశస్విని తదితరులు పాల్గొన్నారు.

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం
# అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ

పేదల భూములు

కాజేసిన వారిని వదిలిపెట్టం

నిషేధిత జాబితాలో కొత్తగా

అంగుళం భూమి కూడా చేర్చలేదు

భూముల ధరల సవరణతో స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల ఆదాయం 20% వరకు పెరుగుదల

త్వరలో అసైన్డ్

భూములపై

సమగ్ర విధాన నిర్ణయం

కేంద్రం నిధులు ఇవ్వకపోయినా

ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు చెల్లిస్తాం



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూలై 2ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఽ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు.ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు.రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు.రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు.ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్లను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి గారు విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఫైనల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు.భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ ఽ రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## ఘనంగా ఏఎన్ఎం
## జుత్తిక లీల పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ

అంకితభావంతో 26 ఏళ్ల సేవ.. ఘన సన్మానంతో జుత్తిక లీలకు ఆత్మీయ వీడ్కోలు



నెల్లిమర్ల నియోజకవర్గం ఆగస్ట్ 02)పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం జుత్తిక లీల పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ అభినందన సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వైద్యాధికారులు డాక్టర్ ఎస్. ప్రమీల దేవి, డాక్టర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా వైద్యాధికారులు, గతంలో ఆమెతో కలిసి పనిచేసిన సిబ్బంది, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు జుత్తిక లీల అందించిన సేవలను హృదయపూర్వకంగా కొనియాడారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆమె చూపిన అంకితభావం, సేవా తత్పరత, ఆప్యాయతతో కూడిన వ్యవహార శైలి అందరికీ ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఆమెతో కలిసి పనిచేసిన సహచరులు తమ అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.జుత్తిక లీల మొత్తం 26 సంవత్సరాలపాటు ఆరోగ్య శాఖలో విశిష్ట సేవలు అందించారు.అందులో రాకోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 10 సంవత్సరాలు, పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 16 సంవత్సరాలు అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు. 2026 జూన్ 30న పదవీ విరమణ పొందారు. ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వహించి ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలకు తావివ్వకుండా ఆదర్శ ఉద్యోగిగా నిలిచారని వైద్యాధికారులు ప్రశంసించారు.ఈ సన్మాన సభలో తోట భాస్కరరావు--లీల దంపతులను ఘనంగా సత్కరించి, పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు డాక్టర్ లక్ష్మీ శైలజ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వేదమణి, డిప్యూటీ హెచ్ఈఓ విజయలక్ష్మి, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వర్మ, సూపర్వైజర్ ఉమాపతి, నానమ్మ, గణపతి, ఆరోగ్య సహాయకుడు ఆర్.వి. రమణ, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ విద్యాశాఖ నారా లోకేష్ ఆదేశాలు మేరకు తణుకులో పెన్షన్ పంపండి





ఆగస్టు 2 ప్రతినిధి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు ఐటీ శాఖ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ తణుకు శాసనసభ్యులు శ్రీ ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కలగర వెంకటకృష్ణ రావు ఆదేశాలతో తణుకు టౌన్ ఆరో వార్డు పెన్షన్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ఆరో వార్డు ఇన్చార్జి సిర్రా సుధాకర్ కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రౌడీషీటర్లకు వన్‌టౌన్ పోలీసుల హెచ్చరిక

హద్దులు మీరిస్తే పీడీ యాక్ట్, ఎక్స్‌టర్న్‌మెంట్ చర్యలు తప్పవు – సీఐ రెడ్డప్ప



ధర్మవరం, ఆగస్టు 2; (అరుణ ప్రభ న్యూస్): వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు హద్దులు మీరిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప హెచ్చరించారు.వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో 11 మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని గట్టిగా హెచ్చరించారు. ఎక్కడైనా నేర కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అవసరమైతే పీడీ యాక్ట్, ఎక్స్‌టర్న్‌మెంట్ వంటి చర్యలతో పాటు గొడవలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై మరిన్ని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రౌడీషీటర్లు అల్లర్లకు దూరంగా ఉండి, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని చట్టబద్ధంగా జీవించాలని సీఐ సూచించారు.ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కరాటే శిక్షణతో జాతీయ స్థాయిలో విజయం



ధర్మవరం, ఆగస్టు 2; (అరుణ ప్రభ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా కరాటే శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలవడం ఆనందంగా ఉందని హెడ్మాస్టర్ హేమంత్ బాబు తెలిపారు.తమిళనాడులో జరిగిన ఆల్ ఇండియా క్యోకుషిన్ కరాటే టోర్నమెంట్--2026లో మున్సిపల్ సెంట్రల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బి. మోక్షిత ప్రథమ స్థానం, జె. గీతిక ద్వితీయ స్థానం సాధించగా, బి. ప్రవీణ్ కుమార్ బెస్ట్ ఫైటర్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ చిలిపి వెంకటేష్ మాట్లాడుతూ, కరాటే ముఖ్యంగా బాలికల ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## యువర్స్ ఫౌండేషన్
## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన



ధర్మవరం, ఆగస్టు 2; (అరుణ ప్రభ న్యూస్): పేద ప్రజలకు కంటి వెలుగును అందించడమే తమ లక్ష్యమని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం తెలిపారు.ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో యువర్స్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బెంగళూరులోని నేత్రజ్యోతి కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించాయి. శిబిరంలో 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 39 మందిని ఉచిత కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. వారికి బెంగళూరుకు ఉచిత రవాణా, ఉచిత శస్త్రచికిత్సలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, టిఫిన్, భోజనం ఉచితంగా అందించారు. అనంతరం దాతలు, వైద్యులను సత్కరించారు. కార్యక్రమంలో నేత్రజ్యోతి వైద్యులు, యువర్స్ ఫౌండేషన్ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన చేపల బజారు.. సామాన్యులకు బేజారు!
## ప్రధాన రహదారిపైనే వ్యాపారాలు.. స్తంభిస్తున్న రాకపోకలు

అధికారుల అండదండలతోనే యథేచ్ఛగా సాగుతున్న వైనం!

అల్లూరి జిల్లా చింతపల్లి నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి.. కొందరు వ్యాపారుల తీరుతో ఇప్పుడు చేపల మార్కెట్‌ను తలపిస్తోంది. రోడ్డుపైనే క్రయవిక్రయాలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ స్తంభించిపోయి ప్రయాణికులు, పాదచారులు నరకయాతన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని సంతబయలు సమీపంలో నెలకొన్న ఈ దారుణ పరిస్థితులపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినా, పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సంతబయలు సమీపంలోని ప్రధాన రహదారిని ఆక్రమించుకుని కొందరు వ్యాపారులు బల్లలు వేసి చేపల విక్రయాలు సాగిస్తున్నారు. రహదారిపైనే దుకాణాలు వెలవడంతో కొనుగోలుదారులు తమ ద్విచక్ర వాహనాలను అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే ఇతర వాహనాలకు దారిలేక తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ఇది వాహనదారులకే కాకుండా, రహదారిపై వ్యాపారం చేసుకునే దుకాణదారులకు కూడా ప్రమాదకరంగా మారుతోంది. వాస్తవానికి ఈ చేపల వ్యాపారులను సమీపంలోని సంత మార్కెట్‌లో ఉన్న ఖాళీ స్థలానికి తరలించి, అక్కడే వ్యాపారం చేసుకోవాలని పంచాయతీ అధికారులు గతంలో పలుమార్లు ఆదేశాలు జారీ చేశారు. కానీ, కొందరు వ్యాపారులు ఆ నిబంధనలను బుట్టదాఖలు చేస్తూ మళ్లీ ప్రధాన రహదారిపైనే దర్జాగా తిష్టవేశారు. అయితే, వ్యాపారులు ఇంత యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘించి రోడ్డుపైనే వ్యాపారాలు చేస్తున్నారంటే.. దానివెనుక స్థానిక అధికారుల అండదండలు మెండుగా ఉన్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. స్థానిక పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ట్రాఫిక్ కష్టాలకు తోడు గాలికొదిలేసిన పారిశుద్ధ్యం స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చేపల విక్రయాల అనంతరం మిగిలిన వ్యర్థాలను వ్యాపారులు ఇష్టానుసారంగా బహిరంగ ప్రదేశాల్లోనే పారబోస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాలన్నీ తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఈ వ్యర్థాల వల్ల పారిశుద్ధ్యం పూర్తిగా దెబ్బతిని,

## వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప స్పెషల్ ఫోకస్.. ధర్మవరంలో కనిపిస్తున్న మార్పు

ట్రాఫిక్ సమస్యల పరిష్కారం నుంచి దొంగతనాల నియంత్రణ వరకు.. ఫ్యామిలీ కౌన్సిలింగ్ నుంచి రౌడీషీటర్లపై ఉక్కుపాదం వరకు వరుస చర్యలు



ధర్మవరం, ఆగస్టు 2; (అరుణ ప్రభ న్యూస్): ధర్మవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐగా రెడ్డప్ప బాధ్యతలు చేపట్టిన తర్వాత పట్టణంలో పోలీసింగ్ తీరు గణనీయంగా మారిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ సమస్యల నివారణ, నేరాల నియంత్రణ, ప్రజల్లో అవగాహన, కుటుంబ కలహాల పరిష్కారం, రౌడీషీటర్లపై నిఘా, ఆక్రమణల తొలగింపు వంటి అంశాలపై నిరంతరం దృష్టి సారిస్తూ చురుకైన పోలీసింగ్‌ను



కొనసాగిస్తున్నారు.ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రి వరకు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, రద్దీ రహదారులు, సున్నిత ప్రాంతాలను స్వయంగా పరిశీలిస్తూ ట్రాఫిక్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పీఆర్‌టీ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, అంజుమన్ సర్కిల్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ఆక్రమణలను తొలగించి, రహదారులను ఖాళీ చేయిస్తున్నారు. పూలు, పండ్లు తదితర వ్యాపారాలు నిర్వహించే వారు రహదారులపైకి రాకుండా హెచ్చరిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే టీఎన్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని స్పష్టం చేస్తున్నారు.నేరాల నియంత్రణలోనూ వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో దొంగిలించబడిన టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్రవాహనాన్ని ఆర్టీజీఎస్--365 సీసీ కెమెరాల సహకారంతో కేవలం రెండు గంటల్లోనే గుర్తించి నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం పోలీసుల సమర్థతను చాటింది. సీసీ కెమెరాల వినియోగంతో నేరాలను త్వరితగతిన ఛేదించవచ్చనే సందేశాన్ని ఈ ఘటన మరోసారి నిరూపించింది.ప్రజల్లో అవగాహన కల్పించడానికీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఊరు వెళ్లే వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, విలువైన వస్తువులను భద్రంగా ఉంచాలని, సాధ్యమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తరచూ సూచిస్తున్నారు. దీంతో చోరీలు, ఇతర నేరాల నివారణకు ప్రజల సహకారం కూడా పెరుగుతోందని పోలీసులు చెబుతున్నారు.కుటుంబ కలహాలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే దంపతులకు పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా సమస్యలను సామరస్యంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటివరకు 38 కుటుంబాలను రాజీ చేసి మళ్లీ కలిపినట్లు అధికారులు వెల్లడించారు. కేసుల నమోదు కంటే కుటుంబ బంధాలను కాపాడటానికే ప్రాధాన్యం ఇస్తూ కౌన్సిలింగ్ నిర్వహించడం విశేషం.మరోవైపు రౌడీషీటర్లపై కూడా ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. వారిని తరచూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్, ఎక్స్‌టర్న్‌మెంట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. యువత నేరాల బాట పట్టకుండా ఉండాలని, కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చట్టబద్ధమైన జీవితం గడపాలని సూచిస్తున్నారు.పండుగలు, ర్యాలీలు, రాజకీయ సభలు, సామాజిక కార్యక్రమాల సమయంలో ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుల స్వీకరణ, సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు."ప్రజల భాగస్వామ్యంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యం" అనే లక్ష్యంతో వన్‌టౌన్ పోలీసులు ముందుకు సాగుతుండగా, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడంలో కనిపిస్తున్న మార్పు ధర్మవరం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు చేరువయ్యే పోలీసింగ్‌తో పాటు చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ సీఐ రెడ్డప్ప తీసుకుంటున్న చర్యలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ అభివృద్ధి.

## తాత్కాలికంగా నిర్మించిన కంచె, ఖాళీ స్థలముపై గ్రామపంచాయ తీ అనుమతులు ఎందుకని గ్రా మస్తుల ఆరోపణ.

-ఖాళీ స్థలము ఎవరు ఆక్రమించ కుండా,ప్రభుత్వ అవసరాలకు ప నికొస్తుందని కంచె ఏర్పాటు....



నారాయణపేట జిల్లా --ప్రతినిధి02 ) నారాయణ పేట జిల్లా, ధన్వాడ మండలం,గున్ ముక్కుల గ్రామం లో గల ఎస్సీకాలనీలోని ప్రభుత్వ ఖాళీ స్థలానికి






రక్షణ కల్పించే ఉ ద్దేశంతో కంచె ఏర్పాటు చేశామని గ్రామస్తుల ఆరోపణ.ఈసందర్భం గా గ్రామస్తులు పలువురుమాట్లా డుతూ....ఈస్థలాన్ని ఎవరైన వ్య క్తిగతంగా ఆక్రమించకుండా, భవి ష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు ఇతర ప్రజా ప్రయోజనాలకు ఉప యోగ పడు తుందన్న లక్ష్యం తో కంచె ఏర్పాటుచేశామనిఅన్నారు గ్రామ ఉపసర్పంచ్ నర్సింలు ఈ విషయం రాజకీయ కోణంలో తీ సుకు వెళ్లాలని భావిస్తున్నారని, గ్రామ ఉప సర్పంచ్ గ్రామస్తులపై న లేని పోని ఆరోపణలు చేస్తూ,గ్రామము అభివృద్ధి దిశగా ఆలో చన లేకుండ,ప్రతి చిన్న విషయా నికి అడ్డు పడుతూ,స్వార్థ బుద్ధి తో వ్యవహరిస్తున్నారని తెలిపా రు.ఈ విషయంలో ఉపసర్పంచ్ వ్యక్తంచేస్తున్న అభ్యంతరాలు వా స్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఉ న్నాయని,గ్రామ ప్రజల ప్రయోజ నాల దృష్ట్యా ప్రభుత్వ ఆస్తిని కా పాడే చర్యలను రాజకీయ కోణం లో చూడటం సమంజసంకాదని,ఎవరైనా ఈ స్థలంపై హక్కుఉంద ని భావిస్తే, సంబంధిత రెవెన్యూ పంచాయతీ శాఖ ద్వారా చట్టబ ద్ధ మైన ఆధారాలు సమర్పించ వచ్చని,సంబంధిత అధికారులు తీసుకునే నిర్ణయాన్ని గ్రామ పం చాయతీ గౌరవిస్తుందని,గ్రామ ప్ర జలు అపోహలకు లోనుకాకుండ వాస్తవాలను తెలుసుకుని సహక రించాలని సంబంధిత అధికారు లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో అఖిల పక్ష పార్టీల నాయ కులు,కాలనీవాసులు, పాల్గొన్నా రు.

## విద్యుత్ శాఖ ఏఈ సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగంపై అవగాహన



మానకొండూర్ ఆధి జూలై 2 మానకొండూర్ మండలం పచ్చునూరు సబ్ స్టేషన్ సమీపంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగంపై ప్రజలకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మాన కొండూర్ ఏఈ మాట్లాడుతూ.....సభ్ స్టేషన్ లో విద్యుత్ ఉత్పత్తి అయ్యే విధానం,దాని పనితీరు, వినియోగంపై సుచనలు చేశారు.వర్షకాలం నేపథ్యంలో గృహ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని, పిల్లలను విద్యుత్ కు దూరంగా ఉంచి తడి చేతులతో స్విచ్ బోర్డులను తాక రాదని ఎక్కడైన విద్యుత్ వైర్లు తెగిన సంద్భంలో విద్యుత్ అధికారులకు తెలిపి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ సత్యనారాయణ కోరారు.కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ బుర్ర శ్రీదర్ గౌడ్, నాయకులు కనకం అశోక్ కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్,మాతంగి సహదేవ్ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యవసాయం -పశు పోషణపై ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డికి ప్రత్యేక శ్రద్ధ

ఆదివారం తన వ్యవసాయ పొలంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పర్యాటన





వనపర్తి జిల్లా ప్రతినిధి బాలరాజు 2 ఆగస్టు ఆదివారంఒవైపు ఎమ్మెల్యేగా సమర్థవంతమైన పాలన చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూనేమరోవైపు వ్యవసాయంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డివనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం తన వ్యవసాయ పొలానికి వెళ్లారు.అక్కడ చేపడుతున్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా ఆయిల్ పామ్ సాగు ఏర్పాటు చేయనున్న పొలాన్ని పరిశీలించి, భూసార పరిస్థితులు, సాగుకు అనుకూలత, చేపట్టాల్సిన ఏర్పాట్లపై సిబ్బందితో చర్చించారు.అనంతరం ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న ఆవుల వద్దకు వెళ్లి స్వయంగా అరటిపండ్లు తినిపించారు.వాటి ఆరోగ్య పరిస్థితి, పోషకాహారం, సంరక్షణ విధానాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పశువుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సమయానికి మేత, పోషకాహారం, తాగునీరు, వైద్య పరీక్షలు అందేలా చూడాలని సూచించారు.వ్యవసాయ క్షేత్రంలో ప్రతి పనిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, పశువుల సంరక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు

## రాజేందర్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ



మానకొండూర్ ఆగస్ట్ 2 ప్రతినిధి కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి మాజీ సర్పంచ్ భర్త బేతెల్లి రాజేందర్ రెడ్డి ఆత్మాహత్య చేసుకోగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం రాజేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.రాజేందర్ రెడ్డి పిల్లల చదువు బాధ్యతను తీసుకుని అన్ని విధాలా అండగా ఉంటానని భరోసానిచ్చారు .రాజేందర్ రెడ్డి సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేలా ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పార్టీ నియోజకవర్గ పలువురు నాయకులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

# దమ్ము పేట ప్రగతికి రూ. 1.10 కోట్లు కేటాయింపు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 02 ( :గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె





ఆదినారాయణ అన్నారు.ఆదివారం దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఆయన విస్తృతంగా పర్యటించారు. “హలో శుభోదయం” కార్యక్రమంలో భాగంగా రూ. 1.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఆధునిక కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించే నిధులను రూపాయి కూడా వృథా కాకుండా పూర్తి ప్రణాళికతో వినియోగిస్తున్నామని తెలిపారు. దమ్మపేట గ్రామ పంచాయతీని నియోజకవర్గంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో రవాణా, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఏ ప్రాంతానికి ఎలాంటి అవసరాలు ఉన్నాయో ముందే గుర్తించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు వ్యయం చేస్తున్నామని వివరించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో రాజీ పడేది లేదని అధికారులకు స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. దమ్మపేట పరిధిలోని అంతర్గత రహదారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వివిధ వీధుల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలందరికీ సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా అన్ని వసతులతో కూడిన నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్ దస్తగీర్ మాతృమూర్తిని పరామర్శ పర్యటనలో భాగంగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఎస్కే దస్తగీర్ మాతృమూర్తి ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం తీసుకుంటున్న జాగ్రత్తల గురించి ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్య విషయంలో ఎలాంటి అవసరమున్నా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## దమ్మపేటలో జనసేన 'జన జాతర' - భారీ బైక్ ర్యాలీతో మార్మోగిన పట్టణం...





అశ్వరావుపేట ఆర్సి జనసేన పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం దమ్మపేటలో అత్యంత వైభవంగా జరిగింది. భారీ బైక్ ర్యాలీ, వేలాది మంది జనసైనికుల హాజరుతో దమ్మపేట పురవీధులు 'జై జనసేన' నినాదాలతో మార్మోగాయి.మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు ఎస్కే రహీం నేతృత్వం వహించారు. నియోజకవర్గ నలుమూల నుంచి వందలాది మంది జనసైనికులు, యువకులు, మహిళలు తరలివచ్చారు.కార్యక్రమానికి ముందు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన జెండాలు చేతబూని వందలాది మోటార్ సైకిళ్లతో సాగిన ఈ ర్యాలీలో 'జై జనసేన', 'పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలు మారుమోగాయి. అనంతరం అందరూ ఫంక్షన్ హాల్ లోని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. హాల్ ప్రాంగణం అంతా జనసేన జెండాలతో నిండిపోయింది.

### గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం: గడల శ్రీనివాసరావు

ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ముఖ్య నాయకులు గడల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీని నియోజకవర్గంలో బలమైన శక్తిగా తీర్చిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి కమిటీలను బలోపేతం చేయాలని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. జనసేన అధినేత ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ప్రజా సమస్యలపై జనసేన ఎల్లప్పుడూ రాజీలేని పోరాటం చేస్తుందని, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### అందరి సహకారంతో ముందుకు: ఎస్కే రహీం

కార్యక్రమ నిర్వాహకులు, మండల అధ్యక్షుడు ఎస్కే రహీం మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసిన నియోజకవర్గ జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును ప్రతీ గ్రామానికి తీసుకెళ్తామని, ప్రజాపక్షాన నిలబడి మరిన్ని సేవా కార్యక్రమాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని వివరించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో మండల, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు ప్రసంగించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి యువత, మహిళలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేశారు.

## గద్దర్ మూడో వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ.

అంబేద్కర్ జీవిత చరిత్ర ఆయన కృషిని పాఠ్యపుస్తకంలో చేర్చాలి.

భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు.



ఆగష్టు 2 .మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి భిక్షు భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 105 వ జ్ఞానమాలా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గద్దర్ కుమారుడు సూర్యం, ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మాజీ డిప్యూటీ మే, రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్, గడ్డం శ్రీనివాస్,, కళాకారులు గడ్డం గిరి, యాదగిరి, కృష్ణ, బిక్షు, కార్మికులు తదితరులు పాల్గొని ఆగస్టు 6న రవీంద్ర భారతిలో జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## దాట్ల సత్యనారాయణ చిత్రపటానికి మానస నాని ఘన నివాళి




అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 02:ఇటీవల మరణించిన దాట్ల సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమంలో మానస నాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 వేడుకలు ఘనంగా నిర్వహించాలి - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 02 ): ప్రభుత్వ పథకాలు సక్రమంగా ప్రజలకు చేరాలంటే అధికారుల పాత్ర చాలా కీలకమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు.శనివారం అశ్వారావుపేట క్యాంపు కార్యాలయంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు మరియు అభివృద్ధి పనులపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, అటవీ శాఖ అధికారులు, గృహ నిర్మాణ శాఖ



అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేపడుతున్న పనుల్లో ఎలాంటి అలసత్వం వహించవద్దని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.అనంతరం స్థానిక మినీ స్టేడియంలో ఆగస్టు 15 వేడుకల నిర్వహణ కోసం చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్మిక నాయకుడు మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ




రామగిరి, ఆగష్టు 02 లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, ప్రముఖ కార్మిక నాయకుడు, టిబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లయన్ మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మిర్యాల రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ లయన్స్ క్లబ్ బ్రాడ్జ్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవా దృక్పథం, నాయకత్వం, సమాజం పట్ల ఉన్న అంకితభావాన్ని సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, మిర్యాల రాజిరెడ్డి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూనే సమాజ సేవలో విశేష సేవలందిస్తున్నారని అన్నారు. సమాజ సేవతో పాటు కార్మిక సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న ఆయన సేవా స్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భగవంతుడు ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం ప్రసాదించి మరెన్నో సంవత్సరాలు సమాజానికి సేవ చేసే అవకాశం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కాటం సత్యం, కోశాధికారి టివి సురేష్ బాబు, పాస్ట్ ప్రెసిడెంట్లు మొల్మూరి శ్రీనివాస్, మేకల మారుతి క్లబ్ చైర్‌పర్సన్, ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి లు పాల్గొని మిర్యాల రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించగా, సభ్యులు ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పింగలి వెంకయ్య జయంతి,స్నేహితుల దినోత్సవ వేడుకలు..

మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్ట్ 2 మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని భారతీ విద్యా నికేతన్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ తెలిపారు. స్నేహితుల దినోత్సవ విశిష్టత గురించి, ముఖ్యంగా స్నేహం గురించి విద్యార్థులకు వక్తలు వివరించారు. విలువైన స్నేహితులను






సంపాదించుకోవడం చాలా ముఖ్యమని సూచించారు. దీంతోపాటు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలను సైతం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తమ స్నేహితులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు అందించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. సందర్భంగా పాటలు పాడిన విద్యార్థులు, ఉపన్యాసం అందించిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వాసవియన్ పోర్ స్టార్ కెసిజిఎఫ్ జిల్లా జాయింట్ ట్రెజరరీ మనసాని నాగరాజు, మాజీ గవర్నర్ కల్వ శ్రీనివాస్ ,మాజీ ట్రెజరర్ దొంత లక్ష్మణ్, వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొత్త ఆంజనేయులు,కోశాధికారి తాలంపల్లి పవన్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు తాళంపల్లి అరవింద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



హిందూపురం, ఆగస్టు 2 శ్రీ సత్యసాయి జిల్లా తిమ్మాపురం సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు.మృతుడు నడిపి వెంకటేష్ (50)గా గుర్తించారు.ఆయన కుటుంబ సభ్యుల్లో భార్య లక్ష్మీదేవి, కుమారులు మురళి మరియు నరసింహమూర్తి ఉన్నట్లు సమాచారం.గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే విరూపాక్షి అక్రమ అరెస్ట్ కూటమి ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనం - మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 2రాత్రి వేళ తలుపులు బద్దలు కొట్టి, సీసీ కెమెరా హార్డ్ డిస్కులు ఎత్తుకెళ్లడం అరాచకంసిట్టింగ్ ఎమ్మెల్యేను కరుడుగట్టిన నేరస్థుడిలా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేచిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే విరూపాక్షిని కలిసి ధైర్యం చెప్పిన అనంత వైసీపీ నేతలుఆలూరు వైసీపీ ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి, ఆయన కుమారుడు చంద్రశేఖర్ లను పోలీసులు అర్ధరాత్రి వేళ అత్యంత దౌర్జన్యంగా, అక్రమంగా అరెస్టు చేయడాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య తీవ్రస్థాయిలో



ఖండించారు. చిప్పగిరి పోలీస్ స్టేషన్ లో అక్రమ నిర్బంధంలో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని తలారి రంగయ్య, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాపరెడ్డి తదితరులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, ఆయన కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇటువంటి అక్రమ అరెస్టులకు, ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం పూర్తిగా కక్షసాధింపు రాజకీయాలకు తెరలేపింది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత (రాత్రి 2.45 గంటల సమయంలో) ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే నివాసంపై భారీగా పోలీస్ బలగాలను మోహరించి, ఇంటి తలుపులు బద్దలుకొట్టి దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించడం అత్యంత హేయమైన చర్య. కరుడుగట్టిన నేరస్థుడి తరహాలో ఒక ప్రజాప్రతినిధిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు.పోలీసులు తమ అరాచకాలను, చట్టవిరుద్ధ చర్యలను కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యే నివాసంలోని సీసీటీవీ కెమెరా హార్డ్ డిస్కులను కూడా దౌర్జన్యంగా ఎత్తుకెళ్లడం చూస్తుంటే, దీని వెనుక అధికార పార్టీ పెద్దల కుట్ర స్పష్టంగా కనిపిస్తోంది. పచ్చ చొక్కాల ఒత్తిళ్లకు లొంగి,ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల తీరు తీవ్ర ఆందోళనకరం.వైసీపీ నాయకులను, కేడర్ ను భయభ్రాంతులకు గురిచేసి రాజకీయంగా లబ్ధి పొందాలనే కుట్రలో భాగమే ఈ అరెస్ట్. చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ అరెస్టులకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఎమ్మెల్యే విరూపాక్షిని, ఆయన కుమారుడిని ప్రభుత్వం వెంటనే బేషరతుగా విడుదల చేయాలి. ఇటువంటి అరాచక పాలనపై వైసీపీ శ్రేణులు ఐక్యంగా న్యాయపోరాటం చేస్తాయి.అని తలారి రంగయ్య హెచ్చరించారు.

## కులం అంతు చూద్దామా?" డా.దేవరాజు మహారాజు . ఇది చదివిన తర్వాత మనసు బరువెక్కుతుంది కులం అంతు చూద్దామా? ఇంకా ఎన్ని బూట్ల దెబ్బలు?



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 2:"ఇది 21వ శతాబ్దమా? లేక మను ధర్మ యుగమా?"2023లో కూడా గ్రామాల్లో "కులం పేరుతో తిట్టడం, గుడికి రానివ్వకపోవడం, నీళ్లు ముట్టనివ్వకపోవడం" జరుగుతోందని ఆయన రాసారు. 1. రాజ్యాంగం ఒక పక్క – కులం ఇంకో పక్కరాజ్యాంగం అందరికీ సమాన హక్కులు ఇచ్చింది. కానీ వాస్తవంలో? హిందూపూర్ సి ఐ బూటు కాలుతో కొట్టడం, బ్రహ్మసముద్రంలో డ్రైనేజీ కబ్జా, బేలుగుప్పలో విద్యుత్ స్తంభం సమస్య... ఇవన్నీ కులం పేరుతోనే. అధికారి కుర్చీలో కూర్చున్నా, మనసులో కులం అహంకారం పోలేదు. "మీరు ఎస్ సి లు, మీకు ఇంతే" అనే భావనే ఇంకా బతికే ఉంది. 2. విద్య, ఉద్యోగం వచ్చినా కులం పోలేదు చదువుకున్నా, ఉద్యోగం వచ్చినా గ్రామానికి వెళ్తే "ఆ కులం వాడు" అనే ముద్ర ఉంటుంది. గుడిలోకి రానివ్వరు, ఫంక్షన్ కి పిలవరు, కూర్చోమన్నా దూరంగా కూర్చోబెడతారు. ఇది శారీరక దాడి కంటే పెద్ద మానసిక హింస. 3. పరిష్కారం ఏంటి? "అంతు చూడడం" అంటే 1. చట్టాల కఠిన అమలు: ఎస్.సి ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేయని పోలీస్ పై కూడా కేసు పెట్టాలి. 2. సామాజిక చైతన్యం: మన పిల్లలకు చిన్నప్పటి నుండే "కులం లేని స్నేహం" నేర్పాలి. మీరు పంపిన ఫ్రెండ్షిప్ డే ఫోటో లాగా. 3. ప్రశ్నించే గొంతు: అన్యాయం జరిగినప్పుడు వీడియో తీయాలి, జె.ఎ.సి గా ఏకం కావాలి, ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు?కులం అనే క్యాన్సర్ కి ఆపరేషన్ చేయాల్సిన టైం వచ్చింది. మందులతో కుదరదు. ప్రతి దళితుడు, ప్రతి నిజమైన మనిషి గొంతు కలిపినప్పుడే కులానికి అంతు కనిపిస్తుంది.కులం చూడకుండా మనిషిని చూసే రోజు వచ్చేదాకా మన పోరాటం ఆగదుజేఏసీ చెలిమప్ప ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు కళ్యాణదుర్గం

## ఎపి ఎం.ఆర్.పి.ఎస్ అక్షరం అభివృద్ధి ఆత్మగౌరవం రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆదేశాలు మేరకు



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 2కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు డాబా రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆఫీస్ ప్రెస్ ధర్మ,పోరాట,దీక్ష. నియోజవర్గం అధ్యక్షులు పిలుపునివ్వడం జరిగింది దీక్ష తరలిరావాలని కోరడమైనది మీట్ పెట్టి పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది ప్రెస్ మీట్ కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి గుబనపల్లి నాగరాజ్,జిల్లా,వర్కింగ్,ప్రెసిడెంట్ మీనగా ఓబులేష్.చలో విజయవాడ ధర్మ పోరాట దీక్ష కొరకు మండల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు ధర్మ పోరాట దీక్ష జరగబోయే సభకు విజయవంతం చేయవలసిన కోరడం జరిగింది ఇన్చార్జి సత్యసాయి జిల్లా ఇంచార్జ్ బండమీద పల్లి నాగరాజు తాలూక అధ్యక్షులు రవీంద్ర ప్ప తాలూకా అధికార ప్రతినిధి హనుమంతరాయుడు తాలూకా కోశాధికారి దుర్గాప్ప కళ్యాణదుర్గం అధ్యక్షుడు సాకే హరిబ్రహ్మసముద్రం మండలం అధ్యక్షుడు రమేష్ సెట్టూరు మండల అధ్యక్షుడు సురేష్ కమ్మదూరు మండలం అధ్యక్షుడు కిరణ్ కుందుర్పి మండలం అధ్యక్షుడు దేవరాజ్ కార్యకర్తలు సెట్టూరు మండల ఉపాధ్యక్షుడు రవి శెట్టూరు కార్యదర్శి మనోజ్ ములకలేడు శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది

## సీపీఐ పాదయాత్రలు జయప్రదం చేయండి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక పాలన నిరసిస్తూ చలో ఢిల్లీ




గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 2 ( కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలననునిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆగస్టు 6 నుంచి 15 వ తేదీ వరకునిర్వహిస్తున్న పాదయాత్రలు, ప్రచార ఆందోళనలు కార్యక్రమాన్ని ద్వారక తిరుమల మండలంలో జయప్రదం చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. సెప్టెంబరు 1 న 'చలో దిల్లీ' కార్యక్రమాన్నిజయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆదివారం నాడు ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం లో సిపిఐ తలపెట్టిన పాదయాత్ర మరియు చలో ఢిల్లీ గోడ పత్రికలను సిపిఐ మండల కార్యదర్శి గోలిమే బాల యేసు ఆధ్వర్యంలో సిపిఐ కార్యకర్తలతో బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో 12 సంవత్సరాలుగా ఎన్డీఏ ప్రభుత్వం,రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారా లేదా? అనేది ప్రజలు ప్రజాప్రతినిధులను ప్రశ్నించాలని ఆయన కోరారు. జిల్లాలో మెట్ట ప్రాంత వరప్రదాయిని చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఈ నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు,అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 6 నుంచి 15 వ తేదీవరకు నిర్వహించే పాదయాత్రలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనికోరారు.సీపీఐ ద్వారక తిరుమల మండల కార్యదర్శి గోలిమే బాల యేసు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.వికసిత్ భారత్ జి రాం జీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ద్వారకాతిరుమల మండలంలో ఇంటి స్థలం లేని పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇట్టి నిర్మాణానికి 500000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 11వ తేదీన ద్వారకాతిరుమల మండలంలో సిపిఐ నిర్వహిస్తున్న ప్రచార ఆందోళన పాదయాత్ర జీవో పర్యటిస్తుందని ఆయన తెలిపారు.ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ద్వారకాతిరుమల మండల కార్యదర్శి యడ్లపల్లి రమేష్, సిపిఐ మరియు బి కే యం యు కార్యకర్తలు గుదే ఆశీర్వాదం ఏపూరి వెంకన్న, యడ్లపల్లి సుబ్బారావు, ఏపూరి రాము లు పొనుకమాటి వెంకట్రావు, పెండ్లి గంగరాజు, తవిడిపూడి యేసు, యడ్లపల్లి లక్ష్మి, ఏపూరి శ్యామల డొక్కా బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమలలో మాదిగ మాస్టిన్ల సాహస ప్రదర్శన పాల్గొన్న ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 2 గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమలలో జనసేన నాయకురాలు దిరిసిన ఫాతిమారాణి ఆధ్వర్యంలో మాదిగ మాస్టిన్ల సాహస విన్యాసాలు, జానపద కళా ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో మాదిగ మాస్టిన్లు 100 కిలోల బరువున్న




రాళ్లతో విన్యాసాలు, ప్రాణాలకు తెగించి ప్రమాదకర వీధి విన్యాసాలు, వెంట్రుకలతో బరువైన వాహనాలను లాగడం, కొబ్బరికాయలను గాలిలోకి ఎగరేసి తలతో పగులగొట్టడం వంటి అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. అదేవిధంగా సాంప్రదాయ డప్పు, కిన్నెర వాయిద్యాలు, జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, మాదిగ మాస్టిన్ల ప్రతిభ గురించి నేటి సమాజానికి సరైన అవగాహన లేదన్నారు. జీవనోపాధి కోసం ప్రాణాలకు తెగించి సాహస విన్యాసాలు చేస్తున్న వీరికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒలింపిక్స్‌తో పాటు ఇతర అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనే అవకాశాలు కల్పిస్తే తమ ప్రతిభను ప్రపంచానికి చాటగలరని అభిప్రాయపడ్డారు. అలాగే వీరికి పెన్షన్లు, సంక్షేమ పథకాలు, ఇతర అవసరాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరసింహమూర్తి, గోపాలపురం నియోజవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.8 లక్షల విలువైన 41 సెల్‌ఫోన్ల రికవరీ బాధితులకు అందజేసిన సీఐ అజయ్‌కుమార్ సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ సమయంలోనే గుర్తింపు







మార్కాపురం జిల్లా స్టాఫర్ ఉప్పలపాటి రమేష్ ఆగస్టు 2( యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రజలు పోగొట్టుకున్న, చోరీకి గురైన రూ.8 లక్షల విలువైన 41 సెల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందజేశారు. మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం సీఐ కె. అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, ఐటీ కోర్ బృందం, క్రైమ్ టీమ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సెల్‌ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం యర్రగొండపాలెం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ అజయ్‌కుమార్ బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా తీసుకొని, సాంకేతిక ఆధారాలతో తక్కువ సమయంలోనే 41 సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన పోలీసు సిబ్బంది, ఐటీ కోర్, క్రైమ్ బృందాలను అభినందించారు.తమకు తిరిగి సెల్‌ఫోన్లు అందడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డీఎస్పీ, సీఐ అజయ్‌కుమార్, ఎస్ఐలు, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిడిపిఓ.హేమలత భాస్కర్ ఆధ్వర్యంలో చెంచు చిన్నారులకు దుస్తుల పంపిణీ



మార్కాపురం జిల్లా స్టాఫర్ ఉప్పలపాటి రమేష్ ఆగస్టు 2( యర్రగొండపాలెం మండలంలోని గాంధీనగర్, శాంతినగర్, దద్దనాల, చెంచుగూడెం ప్రాంతాల్లో పేదరికంతో బాధపడుతున్న నిరుపేద చెంచు చిన్నారులకు ఆదివారం దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 40 మంది చిన్నారులకు సీడీపీఓ హేమలత భాస్కర్ తన సొంత ఖర్చులతో, తన అన్న జ్ఞాపకార్థం దుస్తులను అందజేశారు.వారం క్రితం ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన సందర్భంగా చిన్నారులు కనీసం ధరించేందుకు తగిన దుస్తులు కూడా లేని దయనీయ పరిస్థితిని ఆమె గమనించారు. దీంతో మానవత్వంతో స్పందించిన సీడీపీఓ హేమలత భాస్కర్, వారికి అవసరమైన దుస్తులను అందించి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో చెంచు ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. తమ పిల్లలకు అండగా నిలిచిన సీడీపీఓ హేమలత భాస్కర్‌కు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.